ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 272

సోమవారం 6-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వరద నిరోధక పథకం క్రింద సోమశిల ప్రాజెక్టు నిర్మాణం

ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. వెల్లడి

నాగార్జునసాగర్‌ను కేంద్రం తీసుకునేవిషయమై ఆర్థికశాఖ పరిశీలన : శ్రీశైలంప్రాజెక్టుకు రష్యన్ యంత్రాల సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 5 :

సోమశిల ప్రాజెక్టును వరదనిరోధక పథకము క్రింద నిర్మాణము చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీ సుబ్బారెడ్డి ఢిల్లీలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రుల సమావేశానికి హాజరై ఇవాళ్టి విమానములో తిరిగివచ్చారు. 18 వ తేదీన ఢిల్లీలో జరిగే వరద నిరోధక మండలి సమావేశానికి 17 న బయలుదేరి వెడతారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇవాళ్టి బయలుదేరి రైలులో భువనేశ్వర్ కాంగ్రెసు సమావేశానికి హాజరుగావడానికి వెడుతున్నారు. జనవరి 16న తిరిగివస్తారు.

నాగార్జునసాగర్‌వంటి పెద్ద నీటిపారుదల పథకాలకు కేంద్రమే నిర్వహించే ప్రతిపాదన నీటిపారుదల శాఖనుంచి కేంద్ర ఆర్థికశాఖ పరిశీలనకు వెడుతుందని, పెద్ద నీటిపారుదల పథకాలేగాక విద్యుచ్ఛక్తి పథకాలు కేంద్రమే నిర్వహించాలనే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వము పరిశీలనలో వున్నదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

వాల్మీక ప్రణాళికలో 700 కోట్ల రూపాయలవరకు నీటిపారుదల పథకాలు ఇదివరకు ప్రారంభించినవి పూర్తిగావలసి వున్నందున కొత్త పథకాలు ఏమీ తీసుకొనరాదని పాత పథకాలను పూర్తిచేయాలని చాలా సంకల్పముగా కనిపిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఈ లోపల ప్రారంభించిన మధ్యరకము, చిన్ననీటి వనరులు పూర్తిచేయవలసివుంటుందని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు రష్యన్ యంత్రాలు, నిర్మాణ సహాయంచేస్తామని నిన్నను తాము ఢిల్లీలోవుండగా ఒక ప్రతిపాదన వచ్చిందని; బదలాయింపు సహాయపద్ధతిన నిర్ణయం చేయవలసింది కేంద్ర ప్రభుత్వమే గనుక వారినే చూడవలసిందిగా తాము సూచించామని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీశైలంద్గిర ప్రాజెక్టు నిర్మాణస్థలము వద్ద పడవల వంతెన పూర్తి అయినదని, దానిపైనుంచి వాహనాలుగూడా వెళ్లినవని, అయిదు టన్నుల బరువుగలవి వెళ్లే అవకాశము వున్నదని, ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు ప్రాజెక్టు పైనుంచి వాహనాలు వెళ్లే అవకాశము వుటుందని మంత్రి చెప్పారు.

రామగుండం, కొత్తగూడెం విద్యుత్ పథకాలు అనుకున్న ప్రకారము సాగిపోగలవని విశ్వసిస్తున్నామని మంత్రి అన్నారు.

ఎయిర్ వైస్‌మార్షల్ అర్జున్‌సింగ్ బేగంపేట విమానదళ శిక్షణ కేంద్రంలో శిక్షణలో ఉత్తీర్ణుడైన వైమానిక విద్యార్థి పైలట్ ఆఫీసర్ ఖుల్లర్‌కు 31 వ తేదీన విన్యాసం సందర్భములో విమానబల సంకేతనాన్ని అంగీకి అమర్చుతున్న దృశ్యం.

"భవితవ్యాన్ని తీర్చిదిద్దే శక్తులు"

న్యూఢిల్లీ, జనవరి 4 :

"మన భవితవ్యాన్ని తీర్చిదిద్దే శక్తులు కొన్ని ఉన్నవనే నమ్ముతున్నాను" అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అన్నారు. 26-వ అంతర్జాతీయ ప్రాచ్య తత్వవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "నేను రాజకీయవాదిని. ఆలోచించేవ్యవధికూడా నాకు లేదు. అయినా ఒక్కొక్కప్పుడు, ఇదంతా ఏమిటి, మనం ఎవరం, ఏంచేస్తున్నాం అనే ఆలోచనలో పడుతుంటాను. ఇవేమైనా మన భవితవ్యాన్ని తీర్చిదిద్దే కొన్ని శక్తులున్నవనే నమ్ముతున్నాను" అన్నారు.

కైరోకు ఎయిర్ మార్షల్ ఇంజనీర్ ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 5: భారత విమాన బలాధిపతి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్ వారంరోజులపాటు అరబ్ రిపబ్లిక్‌లో గడిపేందుకు నిన్నరాత్రి కైరోకు ప్రయాణమై వెళ్లారు.

రక్షణకు, ప్రణాళికలకు అతికష్టంమీద సహాయం

ఈఏడు భారత్‌కు లభ్యంకాగల విదేశీ తోడ్పాటునుగూర్చి పరిశీలకులఅంచనాలు

న్యూఢిల్లీ, జనవరి 5: భారతదేశం రక్షణావసరాలకుగాని, పంచవర్ష ప్రణాళికలకుగాని నూతన సంవత్సరంలో సునాయాసంగా సహాయం లభించగల అవకాశమేమీ కనిపించడంలేదు.

అంతేకాక, వీటిలో ఏ సహాయాన్నియినా సరే పెద్దపెట్టున పొందడానికి భారతదేశం చాలా శ్రమపడవలసివస్తుందని చెప్పేందుకు తగు కారణాలు ఉన్నాయి.

కొన్నివైపులమీద అందజేసిన రక్షణ సహాయాన్ని ప్రభుత్వం వినియోగించుకుంటున్న తీరుచూచి రాజధానిలోని దౌత్యపరిశీలకులు సంతోషించలేకపోతున్నారు.

ఈ సందర్భంలో సహాయం చేస్తున్న పాశ్చాత్యరాజ్యాల వైఖరినే వీరు ప్రతిబింబిస్తున్నారనటానికి ఎట్టి సందేహంలేదు. ఇచ్చిన సైనికసహాయాన్ని మరీ తక్షణం వినియోగించుకోవాలని పాశ్చాత్యరాజ్యాలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

ఇంతకుముందు అందజేసిన సహాయాన్నే ఇంకా వినియోగించుకోలేకుండావున్న పరికరాలు యంత్రాంగానికి పెద్దపెట్టున సహాయం చెయ్యటం విచేకవంతమైనదనికాదని కూడా కొందరు పాశ్చాత్యనిపుణులు వాదిస్తున్నారు. ఇలాంటి అభిప్రాయాలు బహుకొద్దిమంది అధికారులకు మాత్రమే పరిమితమై ఉండటం భారతదేశం అదృష్టమనే అనుకోవచ్చు.

తీవ్ర ఆర్థం రావున్న కొద్దికాలంలో రక్షణ సహాయం పరిమిత మవుతుందని కాదు. భారతదేశం తన వాదాన్ని చక్కగా వివరిస్తే మరింత ఎక్కువ సహాయం పొందవచ్చునని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారని సూచించటమే ఈ వంగతి చెప్పటంలో లక్ష్యం.

ఈ సందర్భంలో ఆయుధాల కర్మాగారాలకు అమెరికా ఇచ్చజూపిన సహాయాన్నే ఉదాహరణగా పేర్కొంటున్నారు. అధికారుల జాప్యం తగ్గించి, వీటి ఏర్పాటుకు ముందుగా జరుగవలసిన సన్నాహాలు జరిపిస్తే ఇతోధికమైన సహాయం లభింపజేయడానికి ఆదేశం సుముఖంగా ఉంది.

మొట్టమొదటి ఆయుధాల కర్మాగారం ఏర్పాటువిషయమై ఇంతవరకూ జరిగిన పనిపట్ల అమెరికన్లకు అసంతృప్తి కలిగిందని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. (ఈ కర్మాగారానికి కావలసిన సాధనసంపత్తిని అమెరికా ప్రభుత్వం పంపుతోంది.)

ఆరు ఆయుధ కర్మాగారాలను నెలకొల్పాలన్న పథకం ఆచరణయోగ్య మైనదేనని పాశ్చాత్య పరిశీలకులు భావిస్తున్నారు. కాని, ఇందుకు ముందుగా జరుగవలసినపనులు తగినంతగా జరుగనందుకు విచారం వ్యక్తం చేస్తున్నారు.

అయితే ఇప్పటున్న ఆయుధ కర్మాగారాలు తమ ఉత్పత్తిని దాదాపు రెట్టింపు చేయగలిగాయని అంగీకరిస్తున్నారు. ఈ కర్మాగారాలు ఒక్క సంవత్సరంలో రు 69 కోట్ల విలువచేసే సైనికసామగ్రులు వుత్పత్తిచేశాయి. ఏ ప్రమాణాలను బట్టిచూచినా ఇది గణనీయమైన అభివృద్ధేనని చెప్పవలసి ఉంది.

హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థలో ఇంజన్ విభాగాన్ని పటిష్టం చేయటంజరిగింది. మిగ్ విమానాల కర్మాగారం విషయంలోకూడా కొంతవరకూ పనిజరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి:

భారతదేశం రక్షణావసరాలకు కొన్ని మిగ్ జెట్ విమానాలు సమకూర్చి, జెట్ ఫైటర్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేయగలమని రష్యన్లు హామీ ఇచ్చినందుకు, పాశ్చాత్య రాజ్యాలవారు హర్షం వ్యక్తంచేసినా, ఈ ప్రాజెక్టు విషయంలో సందేహాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

నూతన సంవత్సరంలో మిగ్ విమానాల ఫ్యాక్టరీ ఏర్పాటుకు రష్యన్లు ఎంతగా సహాయపడేది చూడవలసిఉంది.

ఈ మాట ఎందుకు అనవలసి వచ్చిందంటే, డబ్బుకు సంబంధించి, ఇతర అంశాలు ముందుగా తేలవలసి ఉన్నాయి. తక్కువవడ్డీకి దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడానికి మాస్కో అంగీకరించాలి.

రష్యన్లతో చేసుకున్న ఒప్పందాన్ని, దాని భాగాలు షరతులను "ప్రజా సభ్యులతో బహిర్గతం బయలుపెట్టలేదు. అయితే ఆ షరతులు ఎలా ఉన్నాయన్న విషయమై, నానా ఊహాగానాలు బయలుదేరాయి.

యదార్థానికి "రూపాయలలో చెల్లింపు" అన్న పదాలకు నిరర్థకార్థం చెప్పుకునే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా ఎగుమతులద్వారా—అనగా ఎక్కువైనాసరే విదేశీద్రవ్యంపంపిణీ పెట్టగల సరుకులద్వారా—తిరిగి చెల్లింపు వలసివచ్చినప్పుడు ఇందుకు మరీ అవకాశం ఉంది.

సైప్రస్‌కు సమితి పరిశీలకుడు

థాంట్‌కు బ్రిటన్ అభ్యర్థన

మకారియోస్ కోర్కెలను రష్యా బలపరస్తున్న సూచనలు

ఐక్యరాజ్యసమితి, జనవరి 5 :

సైప్రస్‌లో శాంతి పునరుద్ధరణ కార్యకలాపం ఎలా జరుగుతున్నదీ పరిశీలించేందుకు ఒక పరిశీలకుని పంపవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను బ్రిటన్ కోరింది.

ఈ సంగతి సమితి అధికారి ఒకరు గతరాత్రి వెల్లడించారు.

గ్రీస్, టర్కీలుకూడా ఈ అభ్యర్థన చేయడంలో బ్రిటన్‌తో కలిశాయని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

రష్యా ప్రమేయం

సైప్రస్ ప్రచ్ఛన్నయుద్ధం పెచ్చరిల్లకుండా రష్యా దూరంగా ఉంటుందన్న లక్షణమేమీ కన్పించడంలేదని, సైప్రస్ రక్షణకు ఇతర దేశాలతో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయడంలో మకారియోస్ కోర్కెలను రష్యా బలపరస్తున్నదని లండన్‌చేసిన వార్తలను బట్టి తెలుస్తోంది.

మొన్న బుధవారంనాడు మకారియోస్ ఒప్పందాలను రద్దుచేస్తూ ప్రకటన చేసేముందు సోవియట్ రాయబారి మకారియోస్‌ను కలుసుకున్నాడని ఇస్తాంబుల్ తెలిపింది. సైప్రస్ కమ్యూనిస్టు పార్టీ బహిరంగా సమావేశమై జారిస్, లండన్ ఒప్పందాలను రద్దుచేయాలని ఏకగ్రీవంగా కోరినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

సైప్రస్‌లో ప్రస్తుత కర్ఫ్యూల పరిస్థితిని ప్రవరంకోసం వినియోగించుకోగల అవకాశాన్నికూడా రష్యా జారవిడుచు లేదు.

నికోషియాలో ప్రధాన విరోధి నాటో రాజ్యాలు సైప్రస్‌లోని టర్కీ సైనికులను పాకుగా రిమరు, సైప్రస్ లండన్‌లో జరిపే చర్చలలో కల్పించుకోవటమన్నదేనని అరోపణ చేశారు.

సైప్రస్‌లో పరిస్థితి గురించి లండన్ వర్గాలు చాలా ఆందోళన చెందుతున్నాయి.

కటక్‌కు నెహ్రూ ఆగమనం

కటక్, జనవరి 5 : ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ ఇవాళ ఉదయం 10 గంటలకు ఇక్కడికి వచ్చారు. భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ జరుగుతున్న సందర్భంలో ఆయన 7 రోజులపాటు ఈ రాష్ట్రంలో పర్యటిస్తారు.

ఇక్కడ విమానాశ్రయంలో కొంతసేపు ఉన్నతరువాత హెలికాప్టర్‌లో తల్చేర్‌వెళ్లి అక్కడ ధర్మల్ కర్మాగారానికి శంకుస్థాపన చేస్తారు. టిక్కర్‌పారాదాం స్థలాన్ని సందర్శించి మధ్యాహ్నం 1-30 కు భువనేశ్వర్ వస్తారు.

రాష్ట్రపతిపర్యటనలో దుండగుని ఆరాతీయిస్తామని హామీ

న్యూఢిల్లీ, జనవరి 5: దొంగిలించబడిన మహ్మద్ ప్రవక్త పవిత్రకేశం తిరిగి దొరకినందుకు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ హర్షం వెల్లడించారు.

ఈ సందర్భంలో కాశ్మీర్ సదర్ ఇఫియూనస్ కదన్‌సింగ్‌కు సందేశం పంపుతూ "ఇది మా అందరికీ చాలా హాయికలిగింది. పరిస్థితులు త్వరలో మామూలు స్థాయికి రాగలవనిఆశిస్తున్నాను. ఈ దురదృష్టకరమైన సంఘటన పరిణతంగా కాశ్మీర్ అభివృద్ధి కృషికి ఆటంకం కలగదని ఆశిస్తా. ఈవిషయాన్ని ఇంకాదర్యాప్తు చేసి దుండగుని ఆచూకీ తీయడానికి అన్నివిధాలా ప్రయత్నం జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు ఇవే నాశుభాకాంక్షలు.

గోపబంధునగర్‌లో సంతోషం

గోపబంధునగర్, జనవరి 5: మహ్మద్ ప్రవక్త పవిత్రకేశం తిరిగి దొరకినందుకు భువనేశ్వర్ కాంగ్రెస్ శిబిరంలో సంతోషం వెల్లివిరిసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ ఇవాళ అన్నారు.

కాశ్మీర్‌లో కల్లోలం రేపి, దేశమంతటా ప్రజలను ఆందోళనపరచిన దుండగులను శిక్షించాలని, ఇలాంటివారిని మన జాతికీ, సమస్త మానవాళికానికి శత్రువులుగా పరిగణించాలని రఘునాథ్ సింగ్ హెచ్చరించారు.

లెవీగా 40% ఇచ్చిన తర్వాతే మద్రాసుకు నెల్లూరు బియ్యం

వ్యవసాయ మంత్రి స్పష్టీకరణ : బియ్యం సేకరణ ఫిబ్రవరిదాకా

అపబోమనికూడా శ్రీబలరామరెడ్డిజవాబు

నెల్లూరు, జనవరి 5:

"సేకరణకు 40% ఇచ్చిన తరువాతనే నెల్లూరు బియ్యం ఏగుమతి అనుమతించ బడుతుం"దని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి చెప్పారు.

శ్రీ బలరామరెడ్డి నిన్న ఇక్కడ బియ్యం మిల్లర్లను, వర్తకులను కలుసుకున్నారు. ఫిబ్రవరిలో కొత్త పంట వచ్చేవరకు ప్రభుత్వము సేకరణను వాయిదా వేయజాలదని ఆయన అన్నారు.

"నిరుటి పైరునుండి నిర్ణయించిన 10వేల టన్నులలో 3 వేల టన్నులుమాత్రమే ఏజెన్సీవున్నారు. ఇక్కడ నరుకు కొరత ఏర్పడినందున స్వాధీనము చేసుకోవలసి వచ్చింది." అని వ్యవసాయమంత్రి చెప్పారు.

సేకరణ ధర నిర్ణయించబడిందని, దానిని నెల్లూరు జిల్లాకోసము మార్చడానికి వీలు లేదని వర్తకుల కోరికను పురస్కరించుకొని మంత్రి చెప్పారు. 100 కిలోగ్రాములకు ప్రభుత్వము నిర్ణయించిన ధర రు 56.93 నయాపైసలుగా వుంది. చౌకధర దుకాణాల్లో కిలో 71 నయాపైసలకు అమ్ముతున్నారు.

వైద్యంలో చనిపోయిన వారికళ్ల వినియోగం

హైదరాబాద్, జనవరి 5: వైద్య అవసరాలకు చనిపోయినవారి నేత్రాలను వినియోగించుటకు వీలుకల్పించే శాసనమును గవర్నరు ఆమోదించారు.

హైదరాబాద్, జనవరి 4: గవర్నరు శ్రీ శ్రీ నాగేష్ జనవరి 14 న రైల్లో ఢిల్లీ వెళ్లి 27 వ తేదీకి తిరిగివస్తారు.

పవిత్రకేశం లభ్యం

బెంగుళూరులో పోలీసు కాల్పులు

ఒకని మృతి: బస్సుల సిబ్బందిసమ్మె ఫలితం

బెంగుళూరు, జనవరి 5: ఆర్. టి. సి. బస్సుల సిబ్బంది ఆకస్మిక సమ్మె సందర్భంగా, తమపై రాళ్లు రప్పలు విసురుతున్న గుంపును చెదరగొట్టేందుకు నిన్నరాత్రి ఇక్కడ పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఒకరు చనిపోయారు. మరొకరు తుపాకి తూటా తగిలి గాయపడినట్లు తెలుస్తున్నది.

డిప్యూటి పోలీసు కమీషనర్‌కు కంట్లో రాతిదెబ్బ తగిలినదని, మరో ముగ్గురు కానిస్టేబుల్స్ గాయపడ్డారని, వీరిలో ఒకరి ఆస్పత్రిలో స్మారకంలేని స్థితిలో వున్నారని పోలీసులు చెప్పారు.

నగరంలో సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ, పోలీసు చట్టంలోని 39; 45 సెక్షన్లు ప్రకటించబడినవి. పోలీసులపై జరిగిన దౌర్జన్యకాండ సందర్భంగా 50 మందిని పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు.

క్రైస్తవ సమైక్యత సర్వమానవ కారుణ్యం

పోప్‌పాల్ విజ్ఞప్తి: ప్రాచ్యభూమికి క్రైస్తవమతాధిపతి జోహార్లు

జెరూసలెం, జనవరి 5: పోప్‌పాల్ నిన్న ప్రాచ్యభూమికి జోహార్లర్పించారు. క్రైస్తవ సమైక్యతకు, సర్వమానవ కారుణ్యానికి విజ్ఞప్తి చేశారు.

కేథలిక్కు ప్రతినిధుల భవనంలో కేథలిక్కు ప్రముఖులు ఆయనను కలుసుకున్నారు.

దేవుడు మనిషిగా అవతరించాలనుకున్నప్పుడు ప్రాచ్యభూమినే ఎన్నుకున్నవిషయాన్ని ఎవరూ మర్చిపోలేరని పోప్ అన్నారు.

ప్రతి స్థానికచర్చి తన స్వంత వ్యక్తిత్వాన్ని, అలవాట్లను, విశేషాలను జరుపుకోవటంలో స్వంత పద్ధతులను నిలబెట్టుకుంటూ అభివృద్ధి చెందిందని ఆయన చెప్పారు. 'ఏకతలోని మన వైవిధ్యానికి, మన కేథలిక్కుమతానికి ఇదేమూలం.' అన్నారాయన.

ప్రతి ఒక్కరి న్యాయసమ్మతమైన విభిన్న తరహాలను పూర్తిగా గౌరవించినప్పుడే ఐకమత్యం కేథలిక్కు మతానికి చెందిన అంశం అవుతుంది. ఐకమత్యాన్ని మన్నించినప్పుడు, మానవసేవకు పాటుపడినప్పుడు మాత్రమే వైవిధ్యం కేథలిక్కు మతంలోని దవుతుందని ఆయన తెల్పారు.

చర్చిసేవకు కేథలిక్కుల శ్రేయస్సుకు పాడుపడుతూ ఎటువంటి విభేధాలులేకుండా ఐకమత్యంతో ఉండాలని ఆయన కేథలిక్కులకు విజ్ఞప్తిచేశారు. కేథలిక్కులు తమ క్రైస్తవ సోదరులను మాత్రమేకాక తరిమివారికికూడా ప్రేమించటం నేర్చుకోవాలన్నారు.

నిన్నరాత్రి గ్రీకు సనాతన పాట్రియార్క్ పోప్‌ను కలుసుకున్నారు. గ్రీకు సనాతనక్రైస్తవ, కేథలిక్కు, ఆర్మేనియన్ తెగలమధ్య వాస్తవిక సహకార వాతావరణం కనపడుతున్నందుకు పోప్ ఆనందించారు.

జెరూసలెంకు పోప్ ఆగమనం

జెరూసలెం, జన 4: పోప్‌పాల్ నేడు జెరూసలెం చేరుకున్నారు. ఆయన విమానంలో రోమ్‌నుండి అమ్మాన్‌కు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు జోర్డాన్‌రాజు శ్రీ హుస్సేన్ స్వాగతం యిచ్చారు. అనేక భాషలవారు స్వాగత నినాదాలు చేశారు. పోప్ విమానంలోనుండి దిగుతూ ఉన్నప్పుడు తెల్లని పావురాలను ఆకాశంలోనికి విడిచిపెట్టారు. ఇద్దరు బాలికలు ఆయనకు పుష్పాలను సమర్పించారు.

సైనిక బ్యాండు వాటికన్, జోర్డాన్ జాతీయగీతాలను ఆలాపిస్తూ ఉండగా ఆయన ఆశీర్వాదం చేశారు.

2000 ఏళ్లకాలంలో రోమన్ కేథలిక్కు సుమాధిపతి జెరూసలెం రావడం ఇదే మొదటి సారి. పోప్‌పాల్ మొదటిజోర్డాన్‌నదిపై క్రీస్తుకు జ్ఞానస్నానం కావింపబడిన చోటును సందర్శించారు. పోప్ 12 మెట్లుదిగి నది ఒడ్డు చేరుకుని ఒంటరిగా ప్రార్థనచేస్తూ నిలబడ్డారు. తర్వాత వెనుదిరిగి ప్రజల హర్షనినాదాలను స్వీకరించారు. ఆ పిమ్మట జెరూసలెం చెలుపలఉన్న లాజరస్ సమాధిని సందర్శించారు.

అమ్మాన్ విమానాశ్రయంలో జోర్డాన్ రాజు స్వాగతవచనాలు పల్కాక పోప్ జవాబిచ్చారు. తర్వాత రాజు ఆయనకు కిఅలో ఏర్పాటుచేసిన రెండు విందులకు బహూకరించారు. పోప్ రాజుకు జోర్డాన్ అభ్యర్థులలో ఉపయోగించడానికిగాను 18 వజ్రాలబ్బపు గడియారాన్ని, ఒక ఎంబ్రాయిడ్ యంత్రాన్ని బహూకరించారు

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశములు పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము !

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తలకు మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము లక్షలాది కుటుంబములలో నేడు పరిపాటి అయింది. ఈ రకమైన పనితో జుట్టు ఒత్తుగా, పొడుగా పెరుగుటను, కేశములు నిగనిగలాడుతూ గోరను చేకూర్చుటను చూచుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.

కాల్గేట్‌తో కనపడే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ మెచ్చుకొంటారు.

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

అక్కుర్తిలో ఇరువర్గాల మధ్య సంఘర్షణ

గుంపులను చెదరగొట్టడానికి గాలిలోకి పోలీసు కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 5: చిత్తూరుజిల్లా అక్కుర్తి గ్రామంలో రెండువర్గాల మధ్య సంఘర్షణను నివారించడానికి సాయుధ రక్షక దళ సిబ్బంది గాలిలోకి మూడు తూటాలను కాల్చినట్లు ఇక్కడకు అధికారులకు వచ్చిన వర్తమానమువల్ల తెలుస్తోంది.

ఆ గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన బారు కొందరు పైవారు కొందరు పొలములో విత్తనాలు నాటటానికి వెళ్లినారని మరొక వర్గమువారు ఆ భూములపై వుండటాన్ని వారు ఆక్షేపించారని తెలుస్తోంది. ఆ సంఘర్షణలో విత్తులు చేసుకొన వెళ్లినవారు కొందరు స్వల్పముగా గాయపడినట్లు పోలీసులు చెప్పారు. ఈ రెండోవర్గము అక్కడనుంచి వెళ్లారని తెలుస్తోంది.

అనంతరము గ్రామములోని రాచవీధిలో రెండువర్గాలకు చెందినవారు సంఘర్షణకు తలపడ్డారని, రాళ్లు రువ్వుకున్నారని సాయుధ పోలీసులు హెచ్చరించినా రాళ్లరువ్వడము ఆగలేదని, ఒకరాయి ఒకపోలీసుకు తగిలినదని అప్పుడు పోలీసులు మూడు తూటాలు గాలిలోకి పేల్చి గుంపులు చెదిరిపోయినవని తెలుస్తోంది.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చినట్లు పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర వార్తలు

మోటుకూరు సులేమాన్‌కు సన్మానం

గుంటకల్లు, డిసెంబరు 31 : నాటక రచయిత శ్రీ మోటుకూరి సులేమాన్‌ను వాణీ ఆర్ట్స్ అమెచ్యూర్స్ వారు ఇటీవల సన్మానించారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ సభకు, రైల్వే సైనిక్ ప్రధాన అధికారి శ్రీ గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక అభ్యర్థనపై నాటక సమితి అధ్యక్షురాలు కుమారి డా. మెహబూబ్‌నిసా కూడా వచ్చారు.

రచయితకు కాశ్మీరు శాలువను గప్పి, చందన తాంబూలాదులతో పాటు రూ 116లు సమర్పించ బడింది. ఈ సందర్భంలోనే చిత్రకారులు, రంగాలంకరణలో ప్రవీణులు అయిన శ్రీ దొరైరాజన్‌ను కూడ సన్మానించి, అర్థనూట సదార్లు సమర్పించారు. తెలుగు భాషా సమితి కార్యదర్శి శ్రీ రామచంద్రరావు, వాణీ ఆర్ట్స్ అమెచూర్స్ తరఫున శ్రీ సులేమాన్‌కు సన్మాన పత్రం సమర్పించారు.

సమ్మేట వాణీ ఆర్ట్స్ అమెచూర్స్ రాజేశ్వరి నాట్యమండలి, ఆదర్శ నాట్యమండలి, మిత్రమండలి, యువజన లభ్యోదయ నాట్య మండలి, తమిళ కళామందిరం, రైల్వే కళాసమితి ముప్పగుగ నాటక సమాజముల నుండియే గాక, తెలుగు భాషా సమితి, స్థానిక పత్రికా రచయితల తరఫున కూడ శ్రీ సులేమాన్‌కు పూల మాలలు అర్పించ బడినవి.

తదుపరి వాణీ ఆర్ట్స్ అమెచూర్స్‌చే 'రక్త సిందూరం' 'రైలు దోపిడి' తమిళ కథా సమాజంచే 'లైట్ ఆఫ్ ఏసియా' నాటికలు ప్రదర్శించ బడినవి. 'రక్త సింధూరంలో' చింగ్‌చాంగ్‌గా శ్రీ భీమారావు, లింగ్‌చాన్‌గా శ్రీ ఆంజనేయులు, రహీంఖాన్‌గా శ్రీ ఎ. వి. నారాయణ, భారతిగా శ్రీమతి లక్ష్మి వివిధ పాత్రల్లో కనిపించారు. 'రైలు దోపిడి'లో చలపతిగా శ్రీ కృష్ణప్ప, సూరిగా శ్రీ నారాయణస్వామి, పీరరాఘవులుగా శ్రీ బి. నారాయణ్, ఇన్‌స్పెక్టరుగా శ్రీ ఎ. వి. ఎస్. రావు నటించారు. రైలు వాగన్ సెట్ శ్రీ దొరైరాజుచే చక్కగా అమర్చబడింది. శ్రీ రాఘవేంద్రరావు వందన సమర్పణతో ఆ నాటి కార్యక్రమం సమాప్తమయింది.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

మైసూరు గవర్నర్ సందర్శన

తిరుత్తని, జనవరి 3. మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ కుటుంబ సమేతముగా మొన్న ఇక్కడికివచ్చి, ఇక్కడి కొండమీద వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శనము చేసికొని, శాస్త్రోక్తంగా దేవునికి పూజార్చనలు చేశారు.

దేవాలయంవద్ద హిందూ ధర్మాదాయాం డివ్యూటీ కమీషనరు శ్రీ దువ్వూరు రామలింగారెడ్డి, తిరుత్తని దేవాలయాల పరిపాలన సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఏం. అంబుచెట్టి, కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. ఎస్. షణ్ముగం, కలెక్టరు శ్రీ ఎస్. కృష్ణస్వామి, ఆర్. డి. ఓ. శ్రీ టి. ఎస్. దొరరాజు, శ్రీ బొల్లిని శ్రీ రాములు నాయుడు, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ సి. చిరంజీవులు నాయుడు (ఎం. ఎల్. ఎ.) గార్లు మైసూరు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. శ్రీ జయచామరాజ వడయార్ పుష్పార్చనకుంభముతో దేవాయ మర్యాదలు చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి సాయంకాల 'రిరుప్పుఘల్' భజన మహోత్సవాలు మొన్న, అంతకుముందు రోజు వైభవోపేతంగా జరిగాయి. 100 భజనసంఘాలవారు, మద్రాసు శాసనసభ సభాపతి శ్రీ ఎస్. వెల్లపాండ్యన్, మంత్రి శ్రీ జి. భూపతిరాజు భజనోత్సవాలలో పాల్గొన్నారు. (స్వ. వి.)

కాళహస్తికి మైసూరు గవర్నర్ రాక

కాళహస్తి, జనవరి 2: శ్రీకాళహస్తీశ్వర జ్ఞానప్రసూనాంబాదేవిదర్శనార్థం మైసూరు గవర్నర్ శ్రీ జయచామ రాజవడయార్ సకుటుంబముగా తిరుమలనుండి నిన్నరాత్రి ఇక్కడకువచ్చారు.

ఆలయమువద్ద శ్రీ డి. ఎస్. శాస్త్రి, అర్చకుడు, తహసీల్దారు, మున్సిపల్ కమీషనర్ కాళహస్తి సమితి అధ్యక్షుడు ఆలయ మర్యాదలతో మైసూరు గవర్నర్‌కు స్వాగతమిచ్చారు. ఈశ్వరునికి, జ్ఞానప్రసూనాంబాదేవికి గవర్నర్ అర్చనలు జరిపిన తరువాత స్వామికి వస్త్రము సమర్పించారు. ఆలయ అధికారులు గవర్నర్‌ను పట్టువస్త్రములతో సత్కరించి, ప్రసాదమునొసంగారు. (స్వ. వి.)

కాకినాడ మున్సిపల్ బడ్జెట్లపై చర్చవాయిదా

కాకినాడ, జనవరి 3 : 1963—64 సంవత్సరపు సవరించబడిన బడ్జెట్, 64—65 సంవత్సరపు బడ్జెట్ అంచనాలపై చర్చను పురపాలక సంఘం సాధారణ సమావేశం వాయిదా వేసింది. కొందరు కౌన్సిలర్లు చేస్తున్న ప్రకటనల దృష్ట్యా, ఈ బడ్జెట్‌లను కౌన్సిల్ త్రోసి పుచ్చేట్లుగా కన్పిస్తున్నది.

పురపాలక సంఘం సాధారణ సమావేశము గత మంగళవారం చేర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన జరిగినది. మొత్తం 66 అంశాల ఎజెండా చర్చకు వచ్చింది. కాని ఎజెండాలోని కొద్ది విషయాలు తప్ప మిగతావి వాయిదా పడినవి. పై రెండు బడ్జెట్‌లను ఆమోదానికై మున్సిపల్ కమీషనరు శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరి సమావేశం ముందుంచారు.

ఖాయంకాని మునిసిపల్ సిబ్బంది ఉద్యోగాలను కొనసాగించుటకు, ఆయా శాఖలను అవసరమైన సిబ్బందిని వేయుటకు సాధ్యమున్నంత వరకు ఈ బడ్జెట్‌లో అవకాశము కల్పించ బడినది. అంతే గాకుండా మునిసిపల్ ఇంజనీరు ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమైన పనులకు టేబాయింపులు చేయుటం జరిగినది. ఆశించినంతగా గత 5 ఏళ్లలోను పురపాలక సంఘం ఆర్థిక స్థితి పెంపొంద లేదని కమీషనర్ తమ నివేదికలో పేర్కొన్నారు. పురపాలక సంఘం ఆదాయం పెంచుటకు ప్రస్తుతమున్న పురపాలక సంఘం మార్కెట్లను అభివృద్ధి పరచుటకూ ఏరీ అమ్మకాలైన, పాల అమ్మకాలైన పన్ను విధించుటకు సూచించ బడినది.

1963—64 సవరించ బడిన బడ్జెట్: ప్రారంభ నిల్వ రు 621544, సాధారణ పద్దు క్రింద మొత్తం ఆదాయం రు 1881097, మొత్తం ఖర్చు రు 21,39,987, కేపిటల్ పద్దు క్రింద మొత్తం ఆదాయం రు 1232543, మొత్తం ఖర్చులు రు 1337180; ఈ రెండు పద్దుల క్రింద మొత్తం అంత్య నిల్వ రు 894131.

1964—65 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ అంచనాలు రు 412896లు ప్రారంభ నిల్వతో ప్రతిపాదించ బడినది. రాబోయే సంవత్సరానికి ఆదాయం రు 1719700 ఆదాయం అంచనా వేయబడినది. సాధారణ ఖాతాలో వివిధ పద్దుల క్రింద ఖర్చులు రు 2259980, కేపిటల్ పద్దు క్రింద మొత్తం ఆదాయం రు 1315350, మొత్తం ఖర్చులు రు 1310350. అంత్య నిల్వ రు 358851. (స్వ. వి.)

భూదాన, గ్రామదాన బిల్లు

హైదరాబాద్, జనవరి 4 : భూదాన, గ్రామదానబిల్లుకు సంబంధించిన సమిష్టి పరిశీలక సంఘం ప్రథమ సమావేశము జనవరి 25 సా 4—30 లకు జరుగుతుంది.

మద్రాస్ అండర్ షరీఫ్

మద్రాస్, జనవరి 4 : మద్రాసు మాజీ మంత్రి శ్రీ యం. శ్రీనివాసరావును అండర్ షరీఫ్‌గా నియమించారు.

బ్రిటన్, భారత హాకీజట్లమధ్య జనవరి 2 వ ఢిల్లీ కార్పొరేషన్ మైదానంలో మూడవటెస్ట్ పోటీ జరిగింది. భారతజట్టు కాప్టెన్ చరంజిత్‌లాల్. ఈ పోటీని 5-1 గోలుల తేడాతో భారతజట్టు గెల్చుకున్నది.

అభివృద్ధి కృషిలో కాంగ్రెసుకు చేయూత

శ్రీ కామరాజ్ విజ్ఞప్తి: నెల్లూరులో ఘనస్వాగతం

నెల్లూరు, జనవరి 5: దేశాభివృద్ధికి కాంగ్రెసు అమలు జరుపుతున్న కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలనీ, కాంగ్రెసు చేస్తున్న ఈ బృహత్కృషిలో ప్రజలు సహకరించాలని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కామరాజనాడార్ నిన్న నిక్కడ విజ్ఞప్తిచేశారు.

భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించే నిమిత్తము ప్రత్యేకరైలులో వెళుతూ శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడికి వచ్చారు. రైల్వేస్టేషన్‌లో నెల్లూరు పౌరులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు. శ్రీకామరాజు ఉపన్యసించే నిమిత్తము రైలునుండి దిగగానే, రైల్వే ప్లాట్‌ఫారం మీద చేసిన వేలాది ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

త్రివర్ణంతో చక్కగా అలంకరించిన రైల్వే ప్లాట్‌ఫారంపై నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘంవారు శ్రీ కామరాజ్‌కు స్వాగతం చెప్పేందుకు సభ జరిపారు.

కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగత మిచ్చినందుకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం నెల్లూరు పౌరులను అభినందిస్తూ, భువనేశ్వర్ మహాసభలో కాంగ్రెసు ప్రజాస్వామ్య సామ్యవాద లక్ష్యాన్ని నిర్వహింపబోతున్నదన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని ప్రత్యేక రైలు నిన్న ఉదయం 6 గంటలకు నెల్లూరుచేరింది. వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, వరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ లక్ష్మణస్వామి, కవున్సిలరు శ్రీజి. నరసింహం, హోటల్సు అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీ చెంచురెడ్డి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును పూలమాలలతో ముంచెత్తివేశారు. ప్రత్యేక రైల్లోవచ్చిన వారికి ఇక్కడ ఉదయం కాఫీ సప్లయి చేయబడింది.

శ్రీ కామరాజు మాట్లాడుతూ ఆవడి కాంగ్రెస్‌లో తీర్మానించిన సామ్యవాద నమూనాసమాజ లక్ష్యమును భువనేశ్వర్‌లో తీర్చి దిద్దబడుతుందని అన్నారు.

బిట్రగుంటలో రైలురాగానే కావలి సమితి అధ్యక్షుడు శ్రీ అయ్యవరెడ్డి బుచ్చిరెడ్డి పొలం సమితి అధ్యక్షుడు శ్రీ తీ. లక్ష్మీ నరసారెడ్డి పత్రికా రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. ఆదిశేషయ్య ఇంకా అనేకమంది పుష్పమాలలువేసి స్వాగతమిచ్చారు. వారివెంట జిల్లా నాయకులు శ్రీ ఆనెం సంజీవరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, జిల్లా కలెక్టరు, జిల్లాపోలీసు సూపరింటెండెంటు, అనేక సమితుల అధ్యక్షులు స్వాగతమిచ్చారు. బిట్రగుంటలో హోటళ్ల సంఘంవారు ప్రత్యేక రైల్లోవచ్చిన వారందరికి అల్పాహారం విందు చేశారు. (స్వ. వి)

క్రీడారంగం:

భారతవైద్యకళాశాలల టెన్నిస్‌టూర్నమెంట్

ప్రప్రథమంగా కాకినాడలో ప్రారంభం

కాకినాడ, జనవరి 4: అఖిల భారత అంతర వైద్య కళాశాల టెన్నిస్ టూర్నమంటుకు నిన్నసాయంత్రం రంగరాయ వైద్యకళాశాల వద్ద, వైద్య విద్యాసమాజం ఉపాధ్యక్షుడు డా॥ బి. వెంకటరాజు ప్రారంభోత్సవము చేశారు.

ఈ ఉత్సవానికి రంగరాయ వైద్యకళాశాల ప్రధాన అధ్యాపకులు డా. వి. రామచంద్రరావు అధ్యక్షతవహించారు. న్యూఢిల్లీ, బొంబాయి, తిరుపేంద్రం, మణిపాల్, వరంగల్, కర్నూలు, అహ్మదాబాద్, విశాఖపట్నం, గుంటూరుల నుంచి వచ్చిన వైద్యకళాశాలల బృందాలతో టెన్నిస్ టూర్నమెంటును ప్రప్రథమంగా ఏర్పాటుచేసిన ఘనత ఆంధ్రకు దక్కింది. టెన్నిస్ సింగిల్స్, డబుల్స్ ఛాంపియన్‌షిప్పులు జనవరి 3 నుంచి 9 వరకు జరుగుతవి.

నష్టంలేకుండా 79 : ఎం.సి.సి 2 వ ఇన్నింగ్స్

బెంగుళూర్, జనవరి 5: ఎం. సి. సి. కి, భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని జట్టుకుమధ్య జరుగుతున్న క్రికెట్‌మ్యాచిలో ఎం.సి.సి. తన రెండవ ఇన్నింగ్స్‌లో వేడు లంచివేళకు నష్టంలేకుండా 79 పరుగులు సాధించింది.

ఎం.సి.సి. తమ మొదటి ఇన్నింగ్స్‌లో మూడువికెట్లకు డిక్లేరుచేసిన 272 పరుగులకు సమాధానంగా, భారత క్రికెట్‌బోర్డు అధ్యక్షుడిజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లకు 298 పరుగులు డిక్లేర్‌చేసింది.

పొద్దార్ సెంచరీపూర్తిచేయటం, ఇన్నింగ్స్ ప్రకటించటం ఒకేసారి జరిగింది.

ఆంధ్ర క్లిష్టస్థితి

రెండువికెట్లు నష్టానికి 11

అనంతపూర్, జనవరి 5: ఆంధ్ర, మదరాసులమధ్య యిక్కడ జరుగుతున్న దక్షిణ మండల రంజీట్రాఫీ మ్యాచిలో, ఆంధ్ర 'ఫాలో ఆన్' అవుతూ, నిన్న రెండవరోజు ఆఖరున రెండువికెట్లు నష్టానికి 11 పరుగులు చేసింది. ఇంతకుముందు స్థానికజట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో, మదరాసు మొదటి ఇన్నింగ్స్ స్కోరు 365 పరుగులకు సమాధానంగా 178 పరుగులుచేసి 'అవుటు' అయినారు.

ఆంధ్ర వైఫల్యం

జాతీయ బాస్కెట్‌బాల్

కలకత్తా, జనవరి 5 : ఇక్కడ జరుగుతున్న జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ స్ట్రీం ఫైనల్లో మైసూర్, పశ్చిమ బెంగాల్‌ను 47—42 పాయింట్లతో ఓడించి ఛాంపియన్‌షిప్ సాధించింది.

పురుషుల సెమీ ఫైనల్సులో మైసూర్, సర్వీసెస్‌జట్లు ఫైనల్లో ప్రవేశించాయి. మైసూర్, రైల్వేలను, (57—54) సర్వీసెస్, ఆంధ్రను (88—51) ఓడించాయి.

విజయవాడ వెల్‌కమ్ క్రికెట్

విజయవాడ, జనవరి 3: జనవరి 1 న జరిగిన వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్ రెండవ రవుండులో విజయా క్రికెట్‌క్లబ్ 106 పరుగుల తేడాతో మిత్రమండలి, విజయవాడపై ఘన విజయం సాధించాయి.

స్కోరు: విజయా క్రికెట్ క్లబ్: 6 వికెట్లకు 203 (జి. రామకృష్ణ 67 నాట్‌ఔట్ (10 ఫోర్స్), ఆర్. జె. ప్రసాద్ 49, (8 ఫోర్స్), వి. ఎస్. కృష్ణమూర్తి 2కి 39)

మిత్రమండలి: 97 (దేవదాస్‌గాంధి 34, పి. ఎస్. ఎన్. శాస్త్రి 5కి 26, పి. గోపాలకృష్ణ 2కి8, రామస్వామి 2కి21.)

అబ్దుల్లాకు ట్రాఫీ

ఆంధ్ర 3 వ మండలపోటీల్లో అనంతపూర్‌కు ప్రథమస్థానం

అనంతపురం, జన 2: డిశంబర్ 22 న అనంతపురంవద్ద సరిమార్పుమైన ఆంధ్రప్రదేశ్ మూడవ మండల పోటీలో అబ్దుల్లాకు వ్యక్తిగత ట్రాఫీ లభించింది. కర్నూలు కడప, చిత్తూరు అనంతపురం జిల్లాలు పాల్గొన్న యీ పోటీలలో అనంతపురం, సీనియర్స్‌లో 98, జూనియర్స్‌లో 109 పాయింట్లతో ప్రథమ స్థానాన్ని గెల్చింది. తరువాత వరుసగా చిత్తూరు (సీనియర్స్ 93—జూనియర్స్ 18) కర్నూలు (సీ-42—జూ-) కడప (సీ 19; జూ 9) వచ్చాయి. వచ్చే సంవత్సరం పోటీలు చిత్తూరులో జరపాలని నిర్ణయించబడ్డది.

కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలతో అనంతపురం స్టేడియంలో జరుగుచుండిన ఆంధ్రప్రదేశ్ మూడవమండల పోటీలు నిన్నటితో ముగిసినవి. గెలుపొందిన వారికి పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కల్యాణిరావుగారి సతీమణి బహుమతి ట్రాఫీలు పంచిపెట్టారు.

పోటీ: 1. అనంతపురం, 2. చిత్తూరు. బాస్కెటు బాలు: 1. అనంతపురం, 2. చిత్తూరు. వారిబాలు: 1. అనంతపురం, 2. చిత్తూరు. కబడీ: 1. అనంతపురం, 2. కర్నూలు, ఫుట్‌బాల్: 1. కర్నూలు, 2. చిత్తూరు. షటిల్‌కాక్: 1. చిత్తూరు, 2. అనంతపురము.

బాడ్మింటన్‌లో చిత్తూరు, కర్నూలుజట్లు 'టై' అయినందున చెరొయొక ఆరు వెలలు ట్రాఫీ లాట్టు పెట్టుకొనేటట్లు ఏర్పాటైంది.

పత్రి నరసింహారావు స్మారక పోటీలు

సత్తెనపల్లి, జనవరి 2 : డిశంబర్ 25 న ముగిసిన పత్రి నరసింహారావు స్మారక పోటీలలో రాష్ట్రంలోని వివిధప్రాంతాలనుంచి వచ్చిన పలువురు ఆటగాండ్రు పాల్గొన్నారు. చెడుగుడు, బాల్ బ్యాడ్‌మింటన్ (షైట్స్), (డబుల్స్), సైకిల్ స్పీడ్, సైకిల్ స్లో, పోటీలు జరిగాయి.

చెడుగుడు పోటీలో కొల్లా వెంకట నారాయణ (పరుచూరు) "గుడ్ లక్" టీమ్ వారు విజయం సాధించారు. సత్తెనపల్లి హైస్కూలు టీమ్ ద్వితీయులుగా వచ్చారు.

బాల్ బ్యాడ్‌మింటన్ సైడ్స్‌లో గుంటూరు యస్. జి. ఓ. టీము ప్రథములగాను, సత్తెనపల్లి పి. యస్. రావు మెమోరియల్ టీము ద్వితీయులుగాను వచ్చారు.

బాల్ బ్యాడ్‌మింటన్ డబుల్స్ సైడ్స్‌లో విజయవాడ సైకిల్ ఇన్స్టిట్యూట్ 'ఏ' మొదటి స్థానము, విజయవాడ సైకిల్ ఇన్స్టిట్యూట్ 'బి' ద్వితీయస్థానము సంపాదించారు.

సైకిల్ రేస్ పోటీలలో పి. హెచ్. ఎ. ఆర్. రాజా, (మచిలీపట్టణం), ప్రథమ స్థానము, బేనుదాను (సత్తెనపల్లి) ద్వితీయ స్థానము పొందారు.

సైకిల్ తాళ్ళూరం పోటీలో యస్. మూసా సాహెబ్ (పొన్నూరు) ప్రథమ స్థానము, యస్. భాషాసాహెబ్ (సత్తెనపల్లి) ద్వితీయస్థానము సాధించారు.

చెడుగుడులో కె. యల్. కాంతారావుకు, బ్యాడ్ మింటన్‌లో మోహన్ (విజయవాడ)కు ప్రత్యేక బహుమతులు లభించాయి.

పాయంత్రం డా. కె. రంగారావుచౌదరి గారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కొడాలి వీరయ్యచౌదరిగారు (తెనాలి) విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు సభికులిని ఆటగాండ్రను ఆహ్వానించారు. కమిటీ అధ్యక్షులు డా. అర్కవరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. అర్కవైజర్ శ్రీ పత్రి జగన్నాథరావు గారు, ఆటలపోటీల నిర్వహణపై నివేదికచదివారు. కమిటీ కార్యదర్శి శ్రీ పి. యల్. బాబు అభివందనలతో బహుమతి ప్రధానసభ ముగిసింది.

సభానంతరం పట్టణ ప్రముఖులకు ఆటగాండ్రకు శ్రీ మద్ది ఆదినారాయణ గారు అల్పాహారవిందు చేశారు.

అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లల మరణం

హైదరాబాద్, జనవరి 5 : చిత్తూరు జిల్లా నడిమంతం గ్రామంలో బుధవారము నాడు సంభవించిన అగ్నిప్రమాదములో ఇద్దరు పిల్లలు కాలి చనిపోయారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జనవరి 7

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 ఈ మాసపుపాట 7-20 సంగీతశిక్షణ 7-30 భక్తి సంగీత్ 7-45 రాగమంజరి. 8-15 విజయవాడ వలె. 9-00 వాతావరణసూచన.

మ. 10-30 క్రికెట్ సమీక్ష 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్య గోష్ఠి 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 క్రికెట్ సమీక్ష 3-00 ప్రసారసమాప్తి.

4-00 క్రికెట్ సమీక్ష.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 భాగీరథ్ శర్మ, బృందం 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరుకోరినపాటలు 8-00 కల్పకం బాల సుబ్రహ్మణ్యం 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 మానిక్‌వర్మ: ఖయాల్ 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వలె

(42.02 మీటర్లు)

మ॥ 10-30 ఎ వలె. 2-00 వాతావరణ సూచన 2-30 ఎ వలె 3-30 ప్రసార సమాప్తి.

4-00 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యసందిని 7-45 ఎ వలె 9-15 ఆం. కార్యక్రమం 9-25 పాట సంగీతం 9-30 ఎ వలె 10-00 ఎస్. సూర్యనారాయణరావు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

కడప

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వలె

(42.02 మీటర్లు)

మ॥ 10-30 ఎ వలె. 2-00 వాతావరణ సూచన 2-30 ఎ వలె 3-30 ప్రసార సమాప్తి.

4-00 ఎ వలె.

(211.3 41,90 మీటర్లు)

మ. 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె.

(211.3 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 [illegible] 7-15 [illegible] 7-30 [illegible] (తమిళం) 7-45 [illegible] వలె 8-55 [illegible] కార్యక్రమం 9-30 నాటకం (ఆంగ్లం) 10-00 సంగీతగోష్ఠి (ఆంగ్లం) 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 హీరాబాయ్ బరోడేకర్ 8-15 దేశభక్తి గేయాలు 8-30 కె.జె.జోస్ : ద్విజబా.

మ. 10-30 హైదరాబాద్ వలె 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన 2-30 హైదరాబాద్ వలె 3-30 ప్రసారసమాప్తి. 4-00 హైదరాబాద్ వలె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థులరేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యసందిని 7-45 రేడియో వార్తావాహిని 8-00 పాంచజన్య రూపకం 8-30 ఉభయకుశలోపరి 8-45 ఫిల్మ్ సంగీతం 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఆంగ్ల కార్యక్రమము 9-25 లలిత సంగీతం 9-30 విశ్వవిద్యాలయాలకు 10-0 రేవతి రత్నస్వామి 10-35 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడల్‌గల్ 7-00 అరుల్‌వాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 కుయిందైకురల్ 7-45 వార్తావాహిని (తమిళం) 7-55 విరామ సంగీతం 8-0 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మారదినిక్షి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము)

సా॥ 5-30 తెంగల్‌పట్ రంగనాథన్ 6-05 ప్రాంతీయ శైయిదికుతిప్పగళ్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 బి వలె 8-55 విరామ సంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు (హిందీ) 9-30 నాటిక (తమిళం) 9-45 సాహిత్య మాగజిన్ కార్యక్రమం (తమిళం) 10-30 ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ. 6-45 ఎ వలె 7-15 సంగీత సంధారి 7-30 ఎ వలె.

(211.3 41,90 మీటర్లు)

మ. 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె.

(211.3 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 [illegible] 7-15 [illegible] 7-30 [illegible] (తమిళం) 7-45 [illegible] వలె 8-55 [illegible] కార్యక్రమం 9-30 [illegible] 10-00 సంగీతగోష్ఠి (ఆంగ్లం) 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రాచీన అర్వాచీన నాగరికతల మేళవింపు అవసరం

పాచ్యభాషావేత్తల సభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 4 :

నవీన ప్రపంచంలో పట్టు తప్పిపోకుండా నిలబడటానికి పాత, కొత్తల మేళవింపు అవసరమని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ప్రాచ్యభాషావేత్తల అంతర్జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ప్రాచీన నాగరికతలలో ఉన్నలోటు ఇప్పటికీ లక్ష్యపథంగానే కనబడుతుందని అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ప్రాచీనుల ఆలోచనావద్ధతి తనను గురించి తాను తెలుసుకోవటంపై కేంద్రకరించబడిఉన్నది. బైటి ప్రపంచాన్నిగురించి తెలుసుకోవటానికి లోపలి మనల్ని గురించి కూడా తెలుసుకోవడం వాంఛనీయం. ఎందుకంటే అది నవీన ప్రపంచంలోని జ్యోతిండ మైన సాంకేతిక మార్పుమధ్య పనిచేస్తుంది. తప్పిపోకుండా నిలబడటానికి సాయపడుతుంది.

"ప్రాచీన నాగరికతలోని ఈ లోతు, ఆధునిక ప్రపంచంలో అతిగడున్న కొత్తలను ఏ విధంగా జోడించాలో నాకు తెలియటంలేదు.

"గతాన్ని ఆధారంచేసుకుని ఆలోచనలు చేసుకునే బహుకొద్ది దేశాలలో భారత్ ఒకటి. భారత్ నిరవధికమైన సంప్రదాయాన్నికూడా అనుసరిస్తున్నది. అయితే ఈ ఆలోచనలు, సంప్రదాయాలు ఆచారాలవంటి అనేక విషయాలలో ముడి పెట్టబడిఉన్నాయి. ఈ అలవాట్లను త్రోసిపుచ్చటం కష్టసాధ్యంగా కనబడుతున్నది. వాటిలో కొన్ని సుగుణాలు, అనేకకీళ్లు ఉన్నాయి. వాటిని పరిశీలించి ఆధునిక పరిస్థితులు అవ్యయిపజేయటానికి చర్యలు తీసుకోవడం విద్వాంసుల పని.

"పాతను కాదని మనలను మనమే కూలదోసుకోలేం. కొత్తనుకూడా కాదనలేను. కొత్తను, పాతను మేళవించాలి. ఇందుకు భారత్‌లో దొరికే విషయసంపదను పరిశీలించడం సాయపడగలదు."

సమావేశం శ్రీ బిస్మిల్లాఖాన్, ఆయన బృందం సన్నాయి మేళంతో మొదలైంది.

ఈ అంతర్జాతీయ కాంగ్రెస్ మొట్టమొదటిసారిగా ప్రాచ్యదేశంలో సమావేశ మవుతున్నది. ఇదివరలో ఆస్ట్రేలియా సమావేశమైనప్పటికీ, అప్పటికి అర్జెంటీనా ప్రెంచి పాలనలో ఉన్నది.

ప్రఖ్యాత సంస్కృత విద్వాంసుడు డాక్టర్ పి. వి. కానే బాలీ అధ్యక్షత విదేశీ ప్రతినిధులకు స్వాగతమిచ్చారు.

అంతర్జాతీయ కాంగ్రెస్ అధ్యక్షపదవినుండి విరమిస్తున్న రష్యన్ ప్రాచ్యభాషావేత్త డాక్టర్ బి. గఫూ

యుద్ధవైఖరి తగదని చైనాకు రష్యా స్పష్టీకరణ

రాజ్యాధినేతలకు కృశ్చేవ్ సందేశంలో పరోక్షంగా భారత-చైనా తగాదా ప్రస్తుతి: పరిశీలకుల వ్యాఖ్య

మాస్కో, జనవరి 4:

భారత-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనటంలో యుద్ధ వైఖరిని విడనాడవలసిందని సోవియట్ యూనియన్ చైనాకు పరోక్షంగానైనప్పటికీ, స్పష్టంగా చెప్పివేసిందని ప్రస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

సరిహద్దు వివాదాల పరిష్కరణలో బలప్రయోగానికి స్వస్తి చెప్పాలని సూచిస్తూ సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నూతన సంవత్సరారంభానికి ముందుగా అఖిలప్రభుత్వాధినేతలకు పంపిన సందేశం ఈ విషయాన్ని విదితంచేసిందని పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ ప్రధాని సందేశంలో భారత-చైనా తగాదా ప్రస్తుతి సూటిగా ఎక్కడా లేకపోయినా, దానిలో ఉన్న చెక్కు భాగాలకు ఆ తగాదాలో సంబంధంకలదని వీరు అంటున్నారు.

నిజానికి ఈ సందేశం, తగాదాను ప్రత్యక్ష సమాలోచనలద్వారాగాని లేదా పరిష్కర్తృత్వాద్వారాగాని లేదా అంతర్జాతీయ న్యాయసంస్థద్వారాగాని పరిష్కరించుకోవాలన్న భారతదేశవాదాన్ని బలపరుస్తోంది.

ఈ ప్రతిపాదనలను సూటిగా పేర్కొనకుండానే ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు: "అవరిష్కృతంగా ఉన్న సమస్యలను, శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి అంతర్జాతీయరంగంలో ఇదివరకే కొన్ని ఉత్తమ పద్ధతులు ఉన్నందువల్లకూడా ప్రాదేశిక వివాదాలకు శాంతియుతమైన పరిష్కారాన్ని అభినందించవలసివస్తోంది. ఆ పద్ధతులు ఇవి: ఆయా రాజ్యాలు ప్రత్యక్ష సమాలోచనలు జరపటం; ఇతరుల సంహాయం పొందటం; అంతర్జాతీయ సంస్థల సహాయం అర్థించటం వగైరా."

శ్రీ కృశ్చేవ్ సందేశం, ప్రపంచవ్యాప్తంగా అన్ని సరిహద్దు వివాదాలకు వర్తించినా, భారత్‌కు వ్యతిరేకంగా చైనా – పాకిస్తాన్‌లు ఇరీకుకావటంవల్ల దానికి ప్రత్యేక ప్రాముఖ్యము ఉన్నదని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

"రక్త సంబంధం, మతం, మొదలైన అంశాలు" "ప్రాదేశికగా ప్రాదేశిక హక్కులు నిల్పుకొనడానికి చేసే వాదాలను ఈ సందేశం ఖండించింది.

శ్రీ కృశ్చేవ్ ఈ సందేశమిచ్చి, సంపూర్ణ పారస్పరిక నిరాయుధీకరణ విషయమై గతంలో తాము చేసిన ప్రతిపాదనకు అనుబంధంగా మరొక ముఖ్యమైన చర్య తీసుకున్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా, పాకిస్తాన్‌దేశాలలో మినహా ప్రపంచం మొత్తంమీద ఈ సందేశానికి మన్నన లభించగలదని వీరు విశ్వసిస్తున్నారు. పాశ్చాత్య రాజ్యాలలో "అడవి మనుష్యుల"నే గాక, అంతర్జాతీయ వ్యవహార జర్నలిస్టులనూ-గల ప్రయోగం ద్వారా ముందుకువెళ్లాలంటున్న ప్రధానాయకుల వేస్తున్న విధానాన్నికూడా దృష్టిలో ఉంచుకునే ఈ సందేశం ఇవ్వబడినట్లుగా కనిపిస్తోంది.

శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు: "తమ దేశ సరిహద్దులను బలప్రయోగం ద్వారా సవరించుకొనడానికి ప్రయత్నించటం ఆసియా ప్రజలకు ప్రమాదకరంకాదా? నిజానికి వారు అవసరేయ్య వచనరంలేదు. ఆసియాలోని కొన్ని రాజ్యాల మధ్యకల సరిహద్దు తగాదాలు ఈనాడు వారి జీవితంమీద వివరీత ప్రభావం చూపుతున్నవి మాట అబద్ధమా? తరతరాలుగా అనుభవిస్తున్న దారిద్ర్యంనుంచి, లేమినుంచి ప్రజానీకానికి విముక్తి కలిగించేందుకు వారు తమ జాతీయ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధిపరచుకొనటం, పరిశ్రమలకు లగు పునాది వేసుకొనటం, వ్యవసాయ అభివృద్ధికి పాటుపడటం ఎంతైనా ముఖ్యం."

అమెరికా పరిశీలన

వాషింగ్టన్, జన 4: ప్రాదేశిక, సరిహద్దు వివాదాల పరిష్కరణ విషయంలో శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనను అమెరికా "తన మిత్రులతోపాటు జాగ్రత్తగా పరిశీలించి, ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఏవైనా నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదేమో ఆలోచించగలద"ని విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

శ్రీ కృశ్చేవ్, అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్‌కూ తదితర రాజ్యాధిపతులకు పంపిన సందేశంపై అమెరికా విదేశాంగశాఖ ఇలా వ్యాఖ్యానించింది: "శ్రీ కృశ్చేవ్ సందేశం ప్రాదేశిక వివాదాలపైనున్న విష్టమైన బుద్ధిలో చేసిన ప్రకటన కాదని చూసి, చూడగానే తెలుస్తోంది. అందువల్ల, శాంతిసాధన విషయమై అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ చేసిన విజ్ఞప్తికి ప్రత్యుత్తరంగా వచ్చిన ఈ సందేశం నిరుత్సాహకరంగా ఉంది."

సరిహద్దు, ప్రాదేశిక వివాదాల పరిష్కరణకు దృష్టిని కోరుతున్న మార్గాన్నే శ్రీ కృశ్చేవ్ సందేశం ప్రతిబింబిస్తోందనీ, అమెరికాకుకల అధికారవర్గంలో ఇది ఒకటనీ అధికారులు పేర్కొన్నారు.

లైవాన్‌లో అమెరికా సైనికదళాల "అక్రమ అక్రమణ"గూర్చి శ్రీ కృశ్చేవ్ చేసిన వ్యాఖ్యానాలు, సరిహద్దు సమస్యలపై తన స్వైఖరాలను తొలగించుకోవటం ఆయన చేసిన విజ్ఞప్తి అమెరికన్లకు అభ్యంతరకరంగా కనిపిస్తున్నాయి.

సోవియట్ ప్రతిపాదనలలోని ప్రధానాంశాలు సమితి నిబంధనావళిలోనే ఉన్నాయని పారిస్‌లోని దౌత్యవర్గాలవారు పేర్కొన్నారు.

సోవియట్ ప్రతిపాదనలు సభ్యులపోలోనూ, ఆసియాలోనూ సర్వత్రా ఆయా యుద్ధాలకు ఉపశమనం కలిగించే "రమణీయ" వైఖరి వ్యాఖ్యానించారు.

అమెరికాలో బ్రిటన్ చర్చలు

లండన్, జన 4: ప్రాదేశిక వివాదాల పరిష్కరణలో బలప్రయోగానికి స్వస్తి చెప్పేందుకు అంతర్జాతీయ ఒప్పందం ఒకటి చేసుకోవాలంటూ శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రతిపాదన గూర్చి బ్రిటన్ త్వరలోనే అమెరికాతోనూ, తదితర మిత్రరాజ్యాలతోనూ సమాలోచనలు జరుపగలదని నేడు ఇక్కడ అధికారులు తెల్పారు.

భారత్‌కు ఇంకా సందేశం రాలేదు

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రాదేశిక, లేదా సరిహద్దు వివాదాల పరిష్కరణలో బలప్రయోగానికి స్వస్తి చెప్పేందుకు అంతర్జాతీయ ఒప్పందం ఒకటి కుదుర్చుకోవాలంటూ సోవియట్ యూనియన్ చేసినట్లుగా వెలువడిన ప్రతిపాదనల విషయంలో సోవియట్ ప్రభుత్వం వద్దనుంచి భారత ప్రభుత్వానికి ఇంతవరకూ ఎట్టి సందేశం అందలేదు.

నూతన సంవత్సరారంభానికి ముందుగా వివిధ రాజ్యాధిపతులకు శ్రీ కృశ్చేవ్ పంపిన సందేశంపై వ్యాఖ్యానించవలసిందని కోరగా విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఈసంగతి చెప్పారు.

అయితే నిన్న విదేశీ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకున్న సోవియట్ రాయబారి శ్రీ బి. ఎ. బెనిడిక్టోవ్. ఈసందేశాన్ని అందజేయడానికే ప్రధానమంత్రిని కలుసుకునేందుకు అవకాశం కల్పించవలసిందిగా కోరి ఉండవచ్చునని తెలుస్తోంది.



ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవ సభలో ఉపరాష్ట్రపతి, విశ్వ విద్యాలయం ఛాన్సలర్ అయిన డా. జకీర్ హుసేన్ డి. లిట్, డి. ఎస్‌సి. గౌరవ పట్టములను అరుగురు ప్రముఖ విద్యావేత్తలకు, శాస్త్రజ్ఞులకు ఇచ్చారు. డి. లిట్. పట్టములు పొందిన వారిలో ప్రొ. ఎ. అబూబకర్, ప్రొ. (డా.) బోరిస్‌బోరి సోవిచ్ పియొట్రోవిస్కీ, ప్రొ. ఇబ్రహీం పారిదూడ్. డి. ఎస్‌సి. పట్టములు పొందినవారిలో సర్ విలియం లారెన్స్ బ్రాగ్, సర్ సి. వి. రామన్, ప్రొ. సత్యేంద్రనాథ్ బోస్ వున్నారు. ఈ చిత్రంలో డా. జకీర్ హుసేన్ సర్ సి. వి. రామన్‌కు గౌరవ పట్టం ఇస్తున్న దృశ్యం చూడవచ్చు.

మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం పునఃలభ్యం

ప్రధానమంత్రి పంసుద్దీన్ ప్రకటన: శ్రీనగర్‌లో ఆనందకోలాహలం

శ్రీనగర్, జనవరి 5:

ఇక్కడికి సమీపంలోని హజరత్‌బల్ మసీదు నుంచి అంతర్ధానమైన మహమ్మద్ ప్రవక్త కేశం తిరిగి కనిపించిందని కాశ్మీర్ ప్రధాని శ్రీపంసుద్దీన్ నిన్న ఒక ప్రకటన చేసినప్పుడు ప్రజలు ఆనందాబ్ధిలో పరవళ్ళు త్రొక్కారు.

కేంద్ర రహస్య పోలీసు కార్యాలయ ఉద్యోగులు, నిన్న సాయంత్రం 5 గంటలకు యీ పవిత్ర కేశాన్ని తిరిగి సాధించారని దేశియాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథం రాత్రి ప్రకటించారు.

పవిత్ర కేశంకోసం తొమ్మిది రోజులపాటు తీవ్ర అన్వేషణ జరిగింది.

మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం ఎక్కడ ఎవరివద్ద పట్టుబడ్డదీ వెల్లడించటానికి శ్రీ విశ్వనాథం నిరాకరించారు.

కేంద్ర రహస్యపోలీసు కార్యాలయం డైరెక్టర్ శ్రీ బి. ఎన్. మల్లిక్, స్వయంగా యిక్కడివచ్చి యీ విషయమై దర్యాప్తు సాగిస్తున్నారని ఆయన చెప్పారు.

కాశ్మీర్ ప్రధాని ప్రకటనను ప్రజలు రేడియోలో విన్నవ్వుడు వారి సంతోషానికి పట్టపగ్గాలు లేకపోయాయి. ప్రజలు ఆమితానందంతో శ్రీనగర్ వీధుల్లో పాటలుపాడుతూ నృత్యంచేశారు.

"ఇస్లామ్ జిందాబాద్" అనే కేకలతో వీధులు మారుమ్రోగిపోయాయి. గత 300 సంవత్సరాలుగా హజరత్‌బల్ మసీదువద్ద భద్రపరచబడిన మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశాన్ని పునరుద్ధరించటంలో తోడ్పడ్డ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ యీ జనం నినాదాలుచేశారు.

నగరంలో ఏమూల చూచినా ఆనందం తాండవించింది. స్త్రీలు తమ వరదాలను, పురుషులు టోపీలు, తలపాగాలను అవతలకు గిరవాటువేసి అమితోత్సాహంతో నృత్యం చేసుకున్నారు. ముస్లింలు ప్రార్థనలుచేయటానికి మసీదులకువెళ్ళగా హిందువులు శుభసూచకంగా శంఖాలు పూరించారు. అనేకవేల జనం, కృతజ్ఞతాసూచకంగా ప్రార్థనలు చేయటంకోసం యిక్కడికి 6 మైళ్ళ దూరములో దాల్‌సరస్సు తీరంలోవున్న హజరత్‌బల్ మసీదువైపుగా సాగిపోయారు.

కాశ్మీర్ రేడియో, తన మామూలు కార్యక్రమాన్ని నిలిపివేసి యీ ప్రకటన చేయటంతోనే నగరంలో ఆనందాలరేకలకు మేరలేకపోయింది.

రాష్ట్రానేవి రాజధాని నగరమైన జమ్మూలో హిందువులు, ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో కొన్ని భవనాలు, దుకాణాలు విద్యుద్దీపాలతో అలంకరించబడ్డాయి. ముస్లింలు బయలుదేరదీసిన ఒక ఊరేగింపులో హిందువులు, సిక్కులుగూడా చేరారు.

నన్నారు. దేశప్రజల నందరినీ ముస్లింలు, హిందువులు, సిక్కులుగూడా లయన అభినందించారు.

హజరత్‌బల్ మసీదువద్ద డా. కరణ్‌సింగ్ ప్రార్థన

శ్రీనగర్, జనవరి 4: కాశ్మీర్ సదర్ ఎ. రియాసత్ డా. కరణ్ సింగ్, యీ ఉదయం హజరత్‌బల్ దరగాకువెళ్లి పవిత్ర కేశ పునరుద్ధరణకోసం ప్రార్థనచేశారు.

ఈ సందర్భంలో ప్రార్థనకు బీదల సంతర్పణలకు రు 6 వేలు కానుకగా సమర్పించారు.

నందా, బక్షీల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 5: మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం దొరికిందన్నవార్త తెలియటంతో దేశియాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ప్రధానమంత్రి సహాయానికివెళ్లి యీ సంగతి తెలిపారు. ఆయన, ప్రధానితో ఒక గంటసేపు సంభాషణలు జరిపారు. ప్రస్తుతం ఢిల్లీలోవున్న ఇక్కడి గుల్షాం మహమ్మద్‌కుగూడా యీ సమాచారం తెలుపబడ్డది.

తరువాత కాశ్మీర్ ప్రధానికి ఒక సందేశం పంపుతూ, అందరికృషి ఫలించినందుకు సంతృప్తి ప్రకటించారు. ఒక పెద్దభారం ఒకటి తీరిపోయినట్లు అయిందన్నారు.

పవిత్రకేశ అపహరణ: ఆయూబ్ విమర్శ

రావల్పిండి, జనవరి 5: మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశ అపహరణముస్లింలు ఎవరూ చేసిన పనికాదనీ, అది ఒకవిధమైన కుట్ర ఫలితమనీ అధ్యక్షుడు ఆయూబ్ నిన్న లాహోర్‌లో విలేకరులసమక్షంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు యీ అంశంపై మాట్లాడటం యిదే ప్రథమం.

ప్రధానమంత్రి నెహ్రూ హర్షం

ఇదిలా ఉండగా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఢిల్లీనుంచి కాశ్మీర్ ప్రధానికి ఒక సందేశం పంపుతూ, పవిత్రకేశం దొరికినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. "మీకు, కాశ్మీర్ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను" అన్నారు.

జమ్మూ కాశ్మీర్ సదర్–ఎ–రియాసత్ డా. కరణ్‌సింగ్ ఒక ప్రకటనచేస్తూ, రాష్ట్రంలోని పదకొండు ప్రధానమైన ముస్లిం, హిందూ, సిక్ పుణ్యస్థలాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపించవలసినదిగా ఉత్తరువు చేశారు.

"ఈరోజు నిజంగా మనకు 'ఈద్' అంతపుణ్యదినం" అని కాశ్మీర్ ప్రధాని శ్రీ పంసుద్దీన్ అన్నారు. పవిత్రకేశాన్ని పునరుద్ధరించటంలో దర్యాప్తు జరిపిన సంస్థలను ఉద్యోగులకు లయన అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను తరువాత ప్రకటిస్తా

మద్యనిషేధాన్ని ఇష్టానుసారం మార్చరాదు: నందా హెచ్చరిక

జాతీయవిధానాన్ని రూపొందించడానికి భువనేశ్వర్‌లో వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 5:

మద్యనిషేధం విషయంలో ఇటీవల కన్పిస్తున్న ఆలోచనా ధోరణులగూర్చి భువనేశ్వర్‌లో జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం చర్చిస్తుందని దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా, ప్రధాని శ్రీ నెహ్రూకు రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసినట్లు తెలిసింది.

అఖిలభారత కాంగ్రెసు మహాసభ సందర్భంగా భువనేశ్వర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశాన్ని దేశీయాంగమంత్రి శ్రీ నందా ఏర్పాటుచేస్తున్నారు.

మద్యనిషేధాన్ని సడలించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం యిటీవలచేసిన ప్రకటన దృష్ట్యా, మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలోకూడా అలాంటి చర్య తీసుకునేందుకు ప్రయత్నం జరుగుతున్నట్లు వెలువడినవార్తల దృష్ట్యాసూ భువనేశ్వర్‌లో జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

("మద్యనిషేధ విధానంలో పెద్ద మార్పు చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వము ఆలోచిస్తున్నది. 6 జిల్లాలలో మద్య నిషేధము తొలగించబడవచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వపు మద్యనిషేధవిధానంలో మార్పు దృష్ట్యా మధ్యప్రదేశ్ ప్రభుత్వం మద్యనిషేధ విధానంలోకూడా మార్పు వుండవచ్చు." అని మధ్యప్రదేశ్ ప్రభుత్వ (ప్రతినిధి చెప్పినట్లు ఈనెల 1వ తేదీన కొన్ని పత్రికలు ప్రకటించాయి.)

మద్యనిషేధ సమస్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలేవైనా తమకు తోచినట్లు కంగా భీగా వ్యవహరిస్తే అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడుతవనీ, గనుక దేశశ్రేయస్సు దృష్ట్యా ప్రధాన "విధాన" విషయంలో అంగీకరింపబడిన, అందరికీ వర్తించే సంధానే అనుసరిలంచాలనీ, పూర్తి పరిశీలనా సంప్రతింపులు జరిపిన తరువాత మాత్రమే ముఖ్యమైన మార్పులు చేయబడాలనీ తెలుసుకునేట్లు చేయడమే ముఖ్యమంత్రుల సమావేశం లక్ష్యమని శ్రీ నందా చెప్పినట్లు తెలుస్తున్నది.

మద్యనిషేధాన్ని అమలుజరపడంవల్ల, మద్య నిషేధ విధానానికీ, పరిపాలనకు సంబంధించి ఉత్పన్నమయ్యే విస్తృతసమస్యల విషయంలో వ్యవహరించేందుకు తగు పద్ధతిని ముఖ్యమంత్రులు రూపొందిస్తారు.

మద్యనిషేధ విధానానికి సంబంధించిన ప్రధానసమస్యలన్నిటి విషయంలో అంగీకరింపబడిన ఒక పంథాను అనుసరించడం ముఖ్యమని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమధ్య పూర్తి పరిశీలనా సంప్రతింపులు జరిగినతరువాతే మార్పులు చేయబడాలనీ ఇక్కడ భావించబడినది. మద్య నిషేధ విషయంలో ముఖ్యమైన సూత్రము ఇమిడివున్నదనీ, అంగీకరించబడిన విధానాలను ఏదేని ఒకరాష్ట్రము అనాదరణీయంగా త్రోసివుచ్చితే అది త్రీవ్రఅలజడికి దారితీస్తుందని భావించబడినది.

అన్నిరాష్ట్రాలకు మద్యనిషేధ విధానము ఒకేవిధంగా వుండేట్లు చూచేదృష్ట్యా కేంద్ర ప్రభుత్వము గత ఏడాది ముఖ్యమంత్రులసమావేశాన్ని ఏర్పాటుచేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఒప్పందం ఆధారంగానే మద్యనిషేధం విధానంలో ఏదైనా మార్పు చేయబడాలని అప్పుడు అంగీకరించబడినది. మద్యనిషేధం మరింత గట్టిగా అమలుజరిగే దుకు తీసుకోతగు చర్యలు సూచించేందుకుగాను, ప్రణాళికా సంఘము న్యాయమూర్తి శ్రీ చెక్‌చంద్ అధ్యక్షతన ఒక పరిశీలకబృందాన్ని గత ఏప్రిల్ మాసంలో నియమించింది. వచ్చే రెండు మూడు వెలల్లో ఈ సంఘం తన నివేదికను సమర్పిస్తుందని తెలుస్తున్నది. ఈ పరిశీలక సంఘం సిఫార్సులను దృష్టిలో పెట్టుకొనే మద్యనిషేధపు చట్టాలలో మార్పులను పరిశీలించాలని ఇక్కడ భావించబడుతున్నది.

శ్రీ నిజలింగప్ప వివరణ

రాష్ట్రంలో మద్యనిషేధాన్ని సడలించే విషయమై రాష్ట్రప్రభుత్వము యిప్పుడు ఆలోచిస్తున్నదనీ, మద్యనిషేధం అమలు జరుగుతున్న తీరుపై శ్రీ చెక్‌చంద్ కమిటీ నివేదిక అందినవెంటనే ఒక నిర్ణయం చేయగలదనీ, మద్య నిషేధాన్ని రద్దు చేసినట్లయితే రాష్ట్రానికి వెంటనే రు 5 కోట్లు సాలీనా మిగులుతుందనీ, రెండుమూడు సంవత్సరాలలో ఈ మిగులుదల సాలీనా రు 8–10 కోట్లదాకా పొవచ్చుని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప యిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు. మైసూరు రాష్ట్రంలో నాలుగైదు మూడుసంతుల ప్రాంతంలో యిప్పుడు మద్య నిషేధము అమలులోవున్నదనీ, మద్యనిషేధం అమలుపడేటప్పుడు విధించిన పన్నులు రద్దుచేయటంలో రాష్ట్రప్రభుత్వము నిర్లక్ష్యముగా మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం తాలూకు అనంతపురం జిల్లా విభాగం వారు తీర్మానించారు.

అనంతపురం జిల్లా గ్రామీణ వైద్యులు ఇటీవల శ్రీ డి. వెంకట్రామయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు. 3 సంవత్సరములు సర్వీసు గల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లను (గ్రామీణ వైద్యులు) ఎవ్వరినీ ఉద్యోగం నుండి తొలగించరాదని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఈ రెండు విషయాలను ప్రభుత్వానికి విన్న వించుటకు ఇద్దరు సభ్యులను ఎన్నుకున్నారు.

(స్వ. వి.)

మధ్యప్రదేశ్‌లో మద్యనిషేధం

మద్యనిషేధ విధానములో కొన్ని సవరణలు మార్పులను రాష్ట్రప్రభుత్వము చేసినా, మధ్య నిషేధ ప్రధాన సూత్రంలో మార్పు వుండదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ద్వారకాప్రసాద్ మిశ్రా నిన్న రాయ్‌పూర్‌లో చెప్పారు.

భువనేశ్వర్‌కు వెళ్లుతూ మన నిమిత్తాన్ని కొద్ది సేపు ఆగిన్నప్పుడు వర్తిస్తుతో మాట్లాడుతూ, మద్యనిషేధ విధానంలో రాష్ట్రప్రభుత్వము కొన్ని సవరణలు చేయబడినవని వెలువడినవార్తలు ఊహాగానాలు మాత్రమేనని శ్రీ మిశ్రా అన్నారు.

"కొత్త వేతనములు వెంటనే ఇవ్వాలి"

అనంతపురంజిల్లా గ్రామీణ వైద్యుల విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 4:

17—9—62 తేదీన జారీ చేయబడిన 1182 నంబరు జి. వో. మేరకు 1—11—62 నుండి కొత్త వేతనములు రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు మెట్రిక్యులేషన్‌లకు నిరాలస్యముగా మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం తాలూకు అనంతపురం జిల్లా విభాగం వారు తీర్మానించారు.

అనంతపురం జిల్లా గ్రామీణ వైద్యులు ఇటీవల శ్రీ డి. వెంకట్రామయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు. 3 సంవత్సరములు సర్వీసు గల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లను (గ్రామీణ వైద్యులు) ఎవ్వరినీ ఉద్యోగం నుండి తొలగించరాదని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఈ రెండు విషయాలను ప్రభుత్వానికి విన్న వించుటకు ఇద్దరు సభ్యులను ఎన్నుకున్నారు.

(స్వ. వి.)



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తులో ఏమి జరుగబోయేదన్నీ, మీపరిస్థితి నచర్యలు గురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు లేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారిగా వ్రాసి రు. 1-25 నయా పైసలకు మాత్రము. వి.పి. గా పంపగలము. వి.పి. చార్జీలు (ప్రత్యేకం) దుష్ప్రయాసు లేకనైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మాభోగట్టా తృప్తిగా లేనియెడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.

ఖుల్నాలో దోపిడీలు అల్లర్లు

ఒక వ్యక్తి మృతి: 8 మందికి గాయాలు

ఢాక్కా, జనవరి 4: నిన్నసాయంకాలం ఖుల్నాలో రవుడీ గుంపులు అనేకస్థానాలు ఇష్టదోపిడీచేసి, నిప్పంటించారని, ఈ అల్లర్లలో ఒక వ్యక్తి మరణించడం, 8 మంది గాయపడటం జరిగిందని ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలిసింది. అంతక్రితం కాశ్మీర్‌లోని హజరత్‌బల్ మసీదునుంచి మహ్మద్ ప్రవక్త పవిత్ర కేశావశేషాలకు నిరసనగా ప్రదర్శన జరిగింది.

దౌల్‌పూర్ ప్రాంతంలో ఒక గ్రామంపై కూడా దాడిచేసి, అనేక ఇళ్ల దోచుకుని తగులబెట్టారు.

కల్లోలిత ప్రాంతంలో ఉదయంనుంచి సాయంత్రంవరకూ కర్ఫ్యూ విధించారు. 144 సెక్షన్ క్రింద కూడా ఉత్తర్వు అమలు జరిపారు.

ఈ అల్లర్ల సందర్భంలో సుమారు 200 మందిదాకా అరెస్టు చేయబడ్డారు.

కలకత్తాకు బయలుదేరిన బారిసాల్ ఎక్స్‌ప్రెస్‌ను ఖుల్నాస్టేషన్‌వద్ద సాయుధముఠా ఒకటి నిన్న అటకాయించి ప్రయాణీకులమీద దాడి చేశారు. పారిపోయి దగ్గరలోవున్న హోటల్లోను, దుకాణాల్లోను తలదాచుకున్న ప్రయాణీకులను యీ గుంపు వెంటాడి వారి వస్తుసంచయాన్ని దోచుకున్నారు.

రైల్వేస్టేషన్‌వద్ద యిద్దరు వ్యక్తులు కత్తిపోట్లకు గురియై మరణించినట్లు తెలిసింది.

బెల్‌గ్రేడ్ వద్ద రైళ్లఢీ: 66 మంది మృతి

300 మందికిపైగా గాయాలు

బెల్‌గ్రేడ్, జనవరి 4:

ఈ సమీపంలో ఇవాళ తెల్లవారుఝామున రెండు ప్యాసెంజర్ రైళ్ళు ఢీకొన్నందువల్ల కనీసం 66 మంది చనిపోయారు. 303 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం బజండ్రిస్టేషన్‌లో జరిగింది. దేశంలోటా ఒకరోజు సంతాపదినంగా ప్రకటించబడింది.

మంచు దట్టంగా కమ్ముకునివున్న సమయంలో ఉదయం 5–30 గంటలకు తూర్పు బెల్‌గ్రేడ్‌లోని పజార్జెవాట్స్‌నుంచి కార్మికులు కర్మాకులతో కిటకిటలాడుతూ వచ్చిన ప్యాసెంజరుపైకి అంతకిందటే స్టేషన్‌వెలుపల ఆగివున్న మరొక ప్యాసెంజర్ రైలును వెనుకనుంచి గుద్దుకొంది.

ఏప్రిల్ 18వ తేదీన కార్మిక దినోత్సవం

ఆచార్యభావే విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 4: దేశంలో ఏటా ఏప్రిల్ 18వ తేదీన కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఆచార్యవినోబా భావే నేడు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

నిన్నసాయంత్రం భిలాయ్ ఉక్కుఫ్యాక్టరీ వద్ద కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ ఆయన ప్రపంచంలోని అనేకదేశాలలో మే 1వ తేదీని కార్మిక దినోత్సవంగా పాటిస్తున్న విషయాన్నిగూర్చి ప్రస్తావించారు.

వ్యవసాయ కార్మికులకు వంటిణీ చేయడానికి గాను మొట్టమొదటిసారిగా 1951 ఏప్రిల్ 18వ తేదీన తెలంగాణాలో 100 ఎకరాల భూదానాన్ని స్వీకరించినదని ఆయన తెల్పారు. 'భూదానం' ప్రారంభమైన దినంగా ఏప్రిల్ 18వ తేదీని కార్మిక దినోత్సవంగా పాటించాలని ఆయన కోరారు.

నమ్మకమైన ఫార్గో*

అనుభవంగల ఫార్గో స్వంతదారులు చెబుతారు ఫార్గోలమీద పెట్టుబడి మంచిదని. ఫార్గోలు నమ్మకమైనవి. రాక్‌వెల్ స్టాండర్డ్ టిమ్‌కెన్ ఆక్సెల్స్‌కు మా కృతజ్ఞతలు—నిర్భయంగా రోడ్డు, లోడు పాకులను తట్టుకోగలవు. ఈ రాక్‌వెల్ టిమ్‌కెన్ ఆక్సెల్స్‌మీద అధికంగా పేలోడును తీసుకుపోవడానికి ఎంతమాత్రమూ సందేహ పడనక్కరలేదు. ఫార్గో కొనడానికి చౌక కాబట్టి మీరు ఎక్కువగా కొనవచ్చు.

ఆశ్చర్యమేముంది దక్షిణ భారతదేశంలో బస్ ట్రాన్స్‌పోర్టు వ్య

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్

రాజకీయరంగంలో ప్రజాసేవద్వారా ఒక వ్యక్తి పేరుప్రతిష్ఠలు, పదవులు ఎలా పొందవచ్చును అనేదానికి శ్రీ కామరాజ నాడార్ జీవితమే ఒక నిదర్శనం. ప్రజా జీవితంలో గొప్పవారు కావాలంటే విశ్వవిద్యాలయాల డిగ్రీలు అవసరంలేదు; ప్రజాభిమానాన్ని చూరగొని, ప్రజాసేవే కాగలిగితే చాలు. ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తి నాయకుడు కాగల అవకాశం లభిస్తుం దనడానికి కూడా శ్రీ కామరాజ ఉత్తమ నిదర్శనం.

శ్రీ కామరాజ ఏ కళాశాలలోను చదవలేదు. ఏ డిగ్రీ పొందలేదు. దేశసేవ చేయడమే ధర్మమని భావించారు. ఆ దేశ సేవా భావమే ఆయనను కార్యరంగంలోనికి దింపింది. అందువల్లనే ఆయన సామాన్య కార్యకర్తగా కాంగ్రెసులో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతానని ఆయన అనాడు కాంగ్రెసులో చేరలేదు. కాంగ్రెసు అధ్యక్షుడు కాగలనన్న ఆశ కూడా ఆయనకు ఏనాడూ లేదు. కాని, నిస్స్వార్థ ప్రజాసేవ ఆయనను ఉన్నత స్థానానికి కొనిపోయింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవి, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి, చివరకు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్ష పదవి సంపాదించి పెట్టినది. ఆయన దేశభక్తి, పరిపాలనా దక్షత ఇతర రాజకీయ వకాలత్ ప్రవంచకు పాత్రమైనవి. నేటి కాంగ్రెసు నాయకులలో శ్రీ కామరాజుకు మాత్రమే ఈ అవకాశం లభించింది. అది ఆయన అదృష్టం.

"అనుసరించగలిగినవారే ఆదేశించగలరు" అనేది నాయకుల లక్షణాలలో విలక్షణమైనది. ఈ లక్షణము అక్షరాల శ్రీ కామరాజులో నివసిస్తుంది. అనుసరించడమంటే బోహాకులు అనడము కాదు. క్రమశిక్షణ అన్న మాట. అందువల్లనే సంస్థలోను, ప్రభుత్వంలోను, పదవిలో ఉన్నా, పదవిలో లేకపోయినా క్రమశిక్షణకు ప్రత్యక్ష నిదర్శనం శ్రీ కామరాజు. అందువల్లనే ఆయన తమిళ నాడుకు ఏకైక నాయకు డనిపించుకున్నారు. చివరకు అఖిలభారత నాయకులలో అగ్రస్థానాన్ని పొందగలిగారు.

శ్రీ కామరాజ ఒక విధంగా తమిళనాడు ప్రజా ప్రతినిధి అనవచ్చు. ఆయన దుస్తులు, ఆయన సంభాషణలు, ఆయన జీవిత విధానం అతి సామాన్య మైనవి. ఆడంబర మనేది ఎక్కడా కానరాదు. అందరికీ అందుబాటులో ఉండడం అందరినీ సమానంగా ఆదరించి, అవకాశ మివ్వడం ఆయన ప్రత్యేకత. "పార్కలాం" (చూద్దాము) అనేది ఆయన నోటి ప్రతిమాట పొందే తొలి వాగ్దానంగా ఉంటుంది. ఆ వాగ్దానం తీర్చినా, తీర్చకపోయినా, ఆయన ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఆయనను కలుసుకున్న ప్రతి ఒక్కరికి కలుగుతుంది. ఆయనలో గల ప్రత్యేక ఆకర్షణ ఇది. దీనికి తోడా జ్ఞాపకశక్తి కూడా ఆశ్చర్యపోవలసినదే. మర్చిపోవడ మనేది ఆయనకు పూర్తిగా కానరాదు. అదే ఆయనను ప్రజల మనిషి అని ప్రసిద్ధి తెచ్చింది.

శ్రీ కామరాజ విరుదునగర్‌లో శ్రీ వి. సి. కుమారస్వామి శ్రీమతి శివకామి అమ్మాలకు 1903 జూలై 15 న జన్మించారు. వారికి ఒక సోదరి ఉంది. విరుదునగర్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసము చేశారు. ఆరవటి తండ్రిని కోల్పోయినారు. తల్లి, ముత్తవ ఆయనను పెంచారు.

కామరాజు కుటుంబ వృత్తి వ్యాపారము. వ్యాపారమునకు కావలసినంత చదువుతో తృప్తి పడలేదు. అందువలన కామరాజుకు ఉన్నత విద్యావకాశము లభించలేదు. వారికి ఇద్దరు మేనమామలు. వారిలో ఒకరికి విరుదునగర్‌లో బట్టల దుకాణము, మరొకరికి త్రివేంద్రంలో కలప దుకాణము ఉండేవి. కామరాజు బట్టల దుకాణములో చేరారు. వ్యాపారము నేర్చుకొనే రోజుల్లోనే మొదటి ప్రపంచ యుద్ధము ప్రారంభమైంది. స్వాతంత్ర్య పోరాటము కూడా అప్పుడే ప్రారంభమైంది. దుకాణానికి వచ్చే పత్రికలను శ్రద్ధగా చదివి ప్రజలకు వార్తలను చెబుతూ ఉండేవారు. ఆవిధముగా ఆయనకు పత్రికా పఠనమునందు ఆసక్తి అధికమైంది. జాతీయ నాయకుల ఉపన్యాసాలవలన దేశభక్తి కలిగి రాజకీయ రంగంలోకి దూకారు. రాజకీయ సభలను ఏర్పాటు చేయడము మొదలుపెట్టారు. దాంతో ఆయన ప్రభుత్వ వ్యతిరేక చర్యల్లోకి దిగుతాడేమోనని ఆయన బంధువులు భయపడ్డారు. పెళ్లిచేస్తే సంసార బాధ్యత నెత్తినపడి రాజకీయాల నుండి విరమించుకుంటాడని భావించి వధువు కోసము అన్వేషించారు. కాని, ఆయన వివాహం మాట ఎత్తకూడదని తల్లికి నిష్కర్షగా చెప్పివేశారు. వివాహం చేసుకోకుండా జీవితాన్ని దేశసేవకు అంకితము చేశారు.

వివాహం చేసుకోవడానికి నిరాకరించిన తరువాత కూడా రాజకీయాల నుండి దూరము చేయడానికి ఆయనను త్రివేంద్రములోని ఇంకొక మేనమామ దగ్గరకు పంపారు. అయితే ఆయన దేశసేవకే అంకితము కాదలచుకున్నారు. అప్పుడు అసహాయోద్యమము జరుగుతోంది. ఆ పోరాటములో చేరడము ద్వారా రాజకీయాల్లో ప్రవేశించారు.

వైకం, సుచీంద్రములలో సత్యాగ్రహములో పాల్గొని స్వస్థానమునకు తిరిగి వచ్చారు. ఇక లాభము లేదనుకొని బంధువులు ఆయనను వదిలివేశారు. దానితో మరింత ఉత్సాహంతో జాతీయ సేవలో దూకారు.

అప్పటికి గాంధీగారి సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైంది. శ్రీ కామరాజ అందులో దూకారు. కాని, అప్పుడు అరెస్టు కాలేదు. ఇంతలో గాంధీగారు ఉద్యమాన్ని నిలిపివేశారు. అయితే కొద్ది రోజుల్లో వేదారణ్యంలో ఉప్పు సత్యాగ్రహము ప్రారంభమైంది. శ్రీ కామరాజ కార్యకర్తలతో సహా వెళ్లి ఆ సత్యాగ్రహములో పాల్గొనుటకు బయలుదేరారు. కాని, ఆయన అక్కడికి చేరేతోగానే రాజీ కుదిరి సత్యాగ్రహము ఆగిపోయింది.

ఆనాడు కాంగ్రెసులో రెండు వాదాలు ఉండేవి. శాసనసభలను, కోర్టులను కళాశాలలను బహిష్కరించా రనేది ఒకటి. శాసనసభల్లో చేరి సహాయ నిరాకరణ చేయాలనే వాదము రెండవది. రాజాజీ కవున్సిళ్ల ప్రవేశమును వ్యతిరేకించారు. సత్యమూర్తి అనుకూలముగా ఉన్నారు. శ్రీ కామరాజ సత్యమూర్తిని అనుసరించారు. 1931 లో గాంధీగారు ఇంగ్లండునుండి తిరిగి వచ్చిన తరువాత వేలూరు జైల్లో ఒక సంవత్సరము శిక్ష అనుభవించారు. 1934 లో శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు విజయానికి ప్రధాన పురుషులు శ్రీ కామరాజనే అనాలి. 1936 లో తమిళనాడులో కాంగ్రెసు ఎన్నికలు జరిగాయి. శ్రీ సత్యమూర్తి అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ సత్యమూర్తి శ్రీ కామరాజ జీవికా జీవికలుగా ఉండేవారు. శ్రీ సత్యమూర్తి శ్రీ కామరాజను కార్యదర్శిగా నియమించారు.

1937 ఎన్నికల్లో విరుదునగర్ నియోజకవర్గం నుండి పోటీలేకుండా శాసన మండలికి ఎన్నికైనారు. 1940 లో తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడై 1954 వరకు 14 సంవత్సరాలు ఆ పదవిలో ఉన్నారు.

1941 వ్యక్తి సత్యాగ్రహములో ఆరెస్టు అయి జైల్లో ఉండగానే విరుదునగర్ పురపాలకసంఘం అధ్యక్షు డుగా ఎన్నికైనారు. 1942లో జైలునుండి విడుదల అయిన తరువాత ఒక్కరోజు చైర్మన్‌గా ఉండి ఆ పదవికి రాజీనామా ఇచ్చారు.

1946 లో సాత్తూరు నియోజకవర్గం నుండి శాసనసభకు పోటీచేసి గెలిచారు. 1952 లో శ్రీవిల్లిపుత్తూరు వర్గము నుండి లోకసభలో ఉన్నారు. మద్రాసు శాసనసభా కాంగ్రెసు పక్షములో ఉత్పన్నమైన పరిస్థితులు పురస్కరించుకొని ముఖ్యమంత్రి పదవిని స్వీకరించవలసి వచ్చింది. అప్పుడు లోకసభకు రాజీనామా లిచ్చి గుడియాత్తము నియోజకవర్గము నుండి శాసనసభకు ఎన్నికైనారు.

1954 లో మలయా, సింహళము మొదలయిన దేశాలలో పర్యటించి అక్కడ నివసించే భారతీయుల స్థితిగతులను పరిశీలించారు. 1957 లో మరల సాత్తూరు నియోజకవర్గము నుండి శాసనసభకు ఎన్నికై రెండవదఫా మద్రాసు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత తమిళనాడులో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.

1962 లో కాంగ్రెసుకు విజయం లభించి శ్రీ కామరాజ మరల మూడవసారి ముఖ్యమంత్రి అయ్యారు. దేశములో కల్లా తక్కువమందితో మంత్రివర్గమును ఏర్పరచిన ఘనత ఆయనకు దక్కింది. దేశములో తమిళనాడును ఆదర్శప్రాయమైన రాష్ట్రముగా చేశారు. శ్రీ కామరాజ పాలనలో పంచవర్ష ప్రణాళికలు విజయవంతముగా అమలు జరిగాయి. మద్రాసు రాష్ట్రము పేరును తమిళనాడుగా మార్చారు. తమిళమును రాజ్యభాషగా చేశారు. ప్రజలు ఆయన హయాములను స్వర్ణ యుగముగా భావిస్తున్నారు.

శ్రీ కామరాజు అందరికీ అందుబాటులో ఉండి అందరితో చక్కగా మాట్లాడుతారు. దీనజనోద్ధరణ ఆయన లక్ష్యం. ప్రతి పక్షనభ్యుల భావాలను తెలుసుకొనుటకు తుల్యిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన కర్మవీరుడు, మంచి రచయిత, వక్త. ఆయనకు పొగడ్త అన్నా, ప్రచారమన్నా గిట్టదు. స్త్రీ జనాభ్యుదయం యందు ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఉంది.

ఎన్నికల తంత్రములో సిద్ధహస్తులు. అపజయం అనే మాట ఆయన శబ్దకోశములో లేదు. తోచిన పనిని తొట్రుపాటు తొందర లేకుండా చేసుకొని పోతారు. బ్రిటిష్ రాణితో సహా అనేకమంది ప్రపంచ నాయకులు, పాలకులు, నియంతలు శ్రీ కామరాజు పరిపాలనా దక్షతను ప్రశంసించారు. "ప్రజలు ఆయన్నే మరల, మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోగలరని ఆశిస్తున్నాను?" అని ఎడింబలో ప్రభువు కూడా అన్నారు. సామాన్య దృష్టిలో విద్యావంతులు గాకపోయినా ఆయనను ప్రపంచ విజ్ఞానులలో ఒకరని చెప్పవచ్చును. ఆయన ముఖ్యమంత్రిగా ఉండటము తమిళనాడు అదృష్టమని చెప్పవచ్చును. ఇప్పు డాయన కాంగ్రెసు అధ్యక్షుడు కావడానికి అంగీకరించడం ఆ సంస్థ అదృష్టమనే భావించవచ్చును.

హిందూస్థాన్ వాణిజ్యమండలి భవనానికి డిసెంబర్ 24 న రక్షణశాఖామంత్రి శ్రీ వై. బి. చవన్ శంకుస్థాపన చేశారు. ఈ చిత్రంలో మద్రాస్ గవర్నర్ విష్ణురామేది, ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్, ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ భువల్కర్ ప్రభృతులున్నారు.

సోషలిజం

—జాతీయీకరణ విధానం

శ్రీ అముల్ దేశాయ్
[భవన్స్ కళాశాల అర్థశాస్త్రాధిపతి]

బ్యాంకుల జాతీయీకరణం గురించి దేశంలో బయలుదేరిన వాదోపవాదాలను కొత్త ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిముగింపు చేశారు. దేశానికి ఈనాడు ముఖ్యంగా కావలసింది సత్వర ఆర్థికాభివృద్ధి సాధనమేనని వారు స్పష్టీకరించారు. బ్యాంకులను జాతీయం చేయడంవల్లగాని, దేశంలో స్వల్పంగా లభించే ఆర్థిక వనరులను ప్రభుత్వం చేతుల్లో పెట్టినంతమాత్రానగానీ ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదు. అదీగాక ప్రయివేటు రంగంలోని బ్యాంకులను క్రమబద్ధంగా నడిపించేందుకు రిజర్వు బ్యాంకుకు అధికారం ఉండనే ఉంది. ఇంకా అవసరమగుచో రిజర్వు బ్యాంకు అధికారాలను విస్తృతపరచే శాసనాలు చేసుకోవచ్చు. ఇపుడు అలాంటి ఆలోచనే సాగుతున్నది గూడా.

దేశాభ్యుదయ సాధనకు అదనపు సాధన సంపత్తినీ, ధనాన్నీ సేకరించుకోవాలంటే బ్యాంకులను జాతీయం చేసేకంటే, ఇప్పుడు బ్యాంకులులేని కొత్త ప్రాంతాలలో బ్యాంకులను ఏర్పరచి కొత్త కాతాదారులనుంచి డబ్బు నాకర్షించవచ్చును. ఈ బ్యాంకింగ్ వ్యాపార విస్తరణ ప్రభుత్వ స్టేటు బ్యాంకు ద్వారాను, లేదా అభివృద్ధి బ్యాంకులాంటి కొత్త సంస్థ ద్వారాగానీ జరుగ వచ్చును. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని బ్యాంకుల మధ్య ఆరోగ్యప్రదమైన పోటీ ఉభయ రంగాలలోని బ్యాంకుల స్థానానికి తోడ్పడుతుంది.

సోషలిజము సాధించడానికి జాతీయీకరణ మార్గోపాయమనే సిద్ధాంతమునకు యూరప్‌లో ప్రాబల్యం తగ్గుతూన్నది. జాతీయమైన పరిశ్రమలు సత్ఫలితాలను చూపలేనిచో జాతీయీకరణ విధానమే యూరప్‌లో దెబ్బ తినగలదని ప్రొఫెసర్ రాబ్బన్ హెచ్చరించారు. "జాతీయీకరణను, ప్రభుత్వ యాజమాన్యాన్ని విస్తృత పరచకుండానే ఎంత వరకు సాంఘిక, ఆర్థిక సమానత్వం సాధించగలమనేదే ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య" అని బ్రిటిష్ కార్మిక పక్ష నాయకుడు కీ. శీ. గైట్‌స్కెల్ స్పష్టంగా ప్రకటించియున్నారు. ప్రభుత్వ సామ్యమును పెంపొందించుకునే ప్రత్యామ్నాయ మార్గంగా ప్రయివేట్ రంగం పరిశ్రమలలో ప్రభుత్వం వాటాలు తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. పరిశ్రమలమీద, పారిశ్రామిక సంస్థలమీద సరిపూర్ణ స్వామ్యం లేకుండానే, ఆ యా పరిశ్రమలమీద వాణిజ్య, వ్యాపసాయక రంగాలన్నిటిపై ప్రభుత్వ యాజమాన్యాన్ని, అజమాయిషీని పటిష్టం చేసుకోవచ్చునని ఆయన అభిప్రాయం. మరణ సుంకముల క్రింద డబ్బు వసూలు చేసి బదులు మరణించిన వ్యక్తి కివున్న పారిశ్రామిక వాటాలను ప్రభుత్వం తీసుకోదగునని, జడ్జెట్ మిగులులో ప్రయివేట్ సంస్థలలోవాటాలు సుకోదగునని గూడా ఈవిషయరంగా వారుసూచనలు చేశారు కూడా. కార్మికులనిస్తి తిభాగస్వతచేయుటకు, వారి ఆర్జనలను పెంపొందించేందుకు, ఆర్థిక సాధన సంపత్తిని సద్వినియోగపరచేందుకు, ఆర్థిక సమతను సాధించేందుకు కూడా పరిశ్రమల యాజమాన్యం ప్రయివేట్ రంగం నుంచి ప్రభుత్వానికి సంక్రమించవలసిన అగత్యం లేదని బ్రిటిష్ లేబర్ పార్టీలోని మరో ప్రముఖ సభ్యుడు క్రాస్‌లాండ్ అభిప్రాయము. సోషలిస్టు ప్రముఖుడు శ్రీ బి. డి. హెచ్. కోల్ కూడా 1957 లోనే ఈ సమస్యపై ఇట్లా వ్రాశారు: "ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయడమనేది అనేక సందర్భాలలో, అనేక రూపాలలో జరుగుతుంది." ప్లానింగ్, బొగ్గు, రవాణాలాంటి భారీ స్వభావాలలో మాత్రమే జాతీయీకరణ వాంఛనీయమన్నారు.

బ్రిటిష్ లేబర్ పార్టీలో అతివాదిగా పేరందిన కీ. శీ. అనురాన్ బెవాన్ కూడా జాతీయీకరణమే తారకమన లేదు. "పాశ్చాత్య దేశాలలోని బహుళ ప్రజానీకం ప్రయివేట్, ప్రభుత్వ రంగాల మిశ్రమ ఆర్థిక విధానాన్ని కోరుతున్నారని, సార్వ జనిన జాతీయీకరణమే సోషలిజముకు మార్గం కాదు"నీ ఆయన అన్నారు. "వ్యక్తి ఆస్తి పాస్తుల జాతీయం చేస్తామని పెద్ద మాటలు చెప్పే క్రియా రహిత సోషలిస్టును చూస్తే నాకు మహా చెడ్డ మంట. వీరి చాంతస్యం సోషలిజానికే ప్రమాదకరం. ప్రయివేట్ ఆస్తులున్నవారందరినీ బెదుర్లోపుంచడం విజ్ఞత అనిపించుకోదు" అనిఆయన హెచ్చరికచేశారు.

బ్రిటిష్ సోషలిస్టులు ఈవిధంగా జాతీయీకరణ నుంచి దృష్టి మళ్లించారు. కష్టార్జితంగాని సంపాదనపై పన్నులు హెచ్చు చేయడం ద్వారాను ప్రయివేట్ పరిశ్రమలలో ప్రభుత్వం ఎక్కువగా వాటాలు తీసుకోవడం ద్వారాను, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువగా బడ్జెట్‌లో కేటాయించడం ద్వారాను, ప్రభుత్వ విధానాలలో కాలోచిత మార్పులు తెచ్చి ప్రభుత్వ స్వామ్యం బదులు సౌరస్వామ్యమును ప్రవేశపెట్టుట ద్వారాను, కార్మికోద్యమాలను ప్రోత్సహించడం ద్వారాను సోషలిస్టు లక్ష్యమును సాధించుకోవచ్చునని శ్రీ బెవాన్ వ్యక్తపరిచారు.

జాతీయీకరణవల్ల ఈవిధమైన నిరుత్సాహం ఒక్క బ్రిటన్‌లోనే గాక, ఇతర యూరప్ దేశాలలో గూడా ప్రబలుతున్నది. "ప్రయివేట్, ప్రభుత్వ రంగాలలోని పరిశ్రమల సహజీవనం అవసరమని హాలెండ్ లేబర్‌పార్టీ 1955 లో ప్రకటించింది. గుత్తాధికార దుష్పరిణామాలు అరికట్టేందుకు పారిశ్రామిక వాణిజ్యరంగాల మధ్య పోటీ వాంఛనీయమని స్విట్జర్లాండులో సోషల్ డెమాక్రాట్లు ప్రకటించారు. గుత్తాధికారం నడుస్తున్న పరిశ్రమలలో సమంజసమైన పోటీకి అవకాశం యివ్వాలి. లేదా ఆ పరిశ్రమలను అజమాయిషీ క్రిందకు తేవాలి" అని ఆ పార్టీ 1959 లో ప్రకటించింది. స్వీడన్‌లో సోషలిస్టుపార్టీ ప్రయివేట్ రంగం ప్రాధాన్యతనే గుర్తించింది. సమాజం పట్ల, వస్తువిని మయదారుల పట్ల, తమ పారిశ్రామిక సిబ్బంది పట్ల బాధ్యతతో నడుచుకుంటూ, సమర్థవంతంగా నడుస్తున్న పరిశ్రమల విషయంలో ప్రయివేట్ రంగమునే ప్రోత్సహించవలెను." అని వారు 1960 లో ప్రకటించారు. ఆసియా సోషలిస్టులు కూడా జాతీయీకరణయెడ ప్రతికూల్యము నిచ్చే ప్రకటించారు. "వర్గ విభేదాలు తొలగించి, జాతీయ సంపదను సక్రమంగా పంచటమే సోషలిస్టు లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు మౌలికమైన ఉత్పత్తి సాధనాన్ని జాతీయీకరావాలి. అయినా వృద్ధి, పారవ, ఆరోగ్యప్రదమైన పోటీ, ధరల అదుపుచేసే విధానము అవాంఛనీయముగాదు"

నాల్గవ ప్రణాళికలో విద్యకిందరు 70 కోట్లు ఖర్చు

ఉపసంఘం సిఫార్సులను వివరిస్తూ విద్యామంత్రి రాజు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3: నాల్గవ పంచవర్ష ప్రణాళికలో విద్య నిమిత్తము (సాధారణ విద్య, సాంకేతిక విద్య)ను 70 కోట్లు ఖర్చు చేయదలచినట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు ఇచ్చట వెల్లడించారు. నాల్గవ ప్రణాళికలో పెట్టుబడి రు. 400 కోట్లు వరకు వుంటుంది.

శ్రీరాజు నేటి సాయంత్రం విద్యకు సంబంధించిన ఉపసంఘం సిఫార్సులను పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వివరించారు.

సాంకేతిక, శాస్త్రీయ గ్రంథాలను తెలుగులోనికి తర్జుమా చేయడానికి కార్యక్రమం రూపొందించి ఇందు నిమిత్తము నాల్గవ ప్రణాళికలో రు 50 లక్షలు ఏర్పాటుచేయాలని ఉపసంఘం చేసిన ముఖ్యమైన సిఫార్సులలో ఒకటిగా వుంది.

ఉపసంఘం ఇంకా ఈక్రింది సిఫార్సులను గూడా చేసింది.

"విశ్వ విద్యాలయాల్లో పోస్టుగ్రాడ్యుయేట్, పరిశోధనకాశములను వృద్ధిచేయాలి. విశ్వవిద్యాలయ ప్రాంతాలకు వెలుపల కనీసము రెండు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను వృద్ధి చేయాలి. సైన్సులో అభిరుచిని ఎక్కువచేయడానికి సైన్సు మ్యూజియం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.

కెమెరామన్, ఎలెక్ట్రిషియన్, డైరెక్టర్లు లాంటి వారికి శిక్షణఇచ్చేందుకు ఫిలిం టెక్నాలజీ సంస్థను ఏర్పాటుచేయాలి.

హయర్ సెకండరీ, విశ్వవిద్యాలయం దశలలో ప్రయోగశాలలు విద్యాసంస్థల అవసరాలను అంచనావేసి సహాయం చేయడానికి 'కమిషన్'ను నియమించాలి.

గ్రంథాలయాలు, సాహిత్యము లలితకళలు, సైన్సు కార్యక్రమాలు, యన్. సి. సి, స్పోర్ట్సు అభివృద్ధికి తగినంత శ్రద్ధ చూపించాలి.

సైన్సు మ్యూజియం, గ్రంథాలయం ఏర్పాటుకు, తెలుగులోకి శాస్త్ర సాంకేతిక గ్రంథాలతర్జుమాకు ఉపసంఘం ప్రాధాన్యము ఇచ్చి గ్రంథాలయానికి రు 25 లక్షలు తర్జుమాకు 50 లక్షలు ఏర్పాటుచేయాలని సిఫార్సు చేశారు.

విద్యాశాఖ, ప్లానింగ్, ఆర్థికశాఖలు, మూడు విశ్వ విద్యాలయాల ప్రతినిధులు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్న ఈ ఉపసంఘం నేడు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతను సమావేశమై వివిధ బృందాలు చేసిన సిఫార్సులను పరిశీలించి విద్యకు సంబంధించి నాల్గవ ప్రణాళికకుగాను ఈక్రింది సిఫార్సులు చేశారు.

నాల్గవ ప్రణాళికలో 25% వరకు ప్రాంతీయ పథకాలకు, రు 100 కోట్లు పంచాయతీ సమితులకు, రు 25 కోట్లు జిల్లా పరిషత్‌లకు కేటాయించాలని మంత్రి వర్గముచేసిన తాత్కాలికనిర్ణయాలను దృష్టిలో వుంచుకొని ఉపసంఘం సమితుల క్రింద ప్రాథమిక విద్యకు రు 30 కోట్లు, జిల్లా పరిషత్‌లద్వారా సెకండరీవిద్యకు 15 కోట్లు కేటాయించవచ్చని అంచనావేశారు. ఇదిగాక సాంకేతికవిద్యకు రు 13 కోట్లు, విశ్వవిద్యాలయం విద్యకు రు 7 కోట్లు, యన్. సి. సి, వ్యాయామవిద్య, స్పోర్టులాంటి వానికి రు 5 కోట్లు సిఫార్సుచేశారు.

స్త్రీవిద్యకు ప్రాధాన్యమిచ్చి 6-11 వీళ్లమధ్య బాలికల ప్రవేశము 80% వుండాలని సూచించారు.

సెకండరీవిద్యకు బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేయాలని బాలికవిద్యపై ఖర్చు సెకండరీవిద్యకు కేటాయించిన మొత్తములో 10% కు తగ్గగూడదు అన్నారు.

ప్రాథమిక విద్యాస్థాయిలో పాఠ్య పుస్తకాలను తయారుచేయించి ఉచితముగా విద్యార్థులకు ఇవ్వాలని, ఈ పుస్తకాలను పాఠశాలలో కనీసము 3 నుండి 5 సంవత్సరాలవరకు అనుసరించాలని చెప్పారు.

అంతర్జాతీయసంస్థలు, స్థానికుల సహకారముతో మాధ్యాహ్నిక భోజనపథకమును విస్తృతము చేయాలని సూచించారు.

వర్షాలకు సమాధానముగా నాగార్జున సాగర్‌లో 'సెంట్రల్ యూనివర్శిటీ' స్థాపనకు కేంద్రము మాత్రప్రాయంగా అంగీకరించిందని, అత్యవసరపరిస్థితి ఏర్పడినందున ప్రతిపాదన కార్యరూపము దాల్చలేదని విద్యామంత్రి చెప్పారు. నాల్గవ ప్రణాళికలో ఈ ప్రతిపాదన పునరుద్ధరింపబడవచ్చని చెప్పారు.

పుస్తకాల విక్రయాలను విక్రయం పన్నుమీద మినహాయించడమువలన ప్రభుత్వానికి రు 2 లక్షలు పోతున్నాయన్నారు.

"విద్యావిధానము ముఖ్యంగా పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులలో లోపమై సమాధానాలు తీసుకొని రావాలని చూస్తున్నాము. నాల్గవ ప్రణాళికలో విశ్వ విద్యాలయాలకు వెలువరి రెండు పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను ఏర్పాటు చేయవలెనా. ఒక్కొక్కదానికి రు 50 లక్షలు ఖర్చు అవుతుంది. నాల్గవ ప్రణాళిక అంతమునకు 80% బాలికలు, 100% బాలురు 6-11 వీళ్ల మధ్యవారు పాఠశాలల్లో ప్రవేశిస్తారు. ఇందుకుగాను అదనముగా 27,500 మంది ప్రాథమిక ఉపాధ్యాయులు, 10 శాతమంది సెకండరీ ఉపాధ్యాయులు అవసరమౌతారు. ప్రాథమిక దశ విద్యార్థులలో 1% మాత్రమే విశ్వ విద్యాలయం చేరుతున్నారని, 35 లక్షల ప్రాథమిక విద్యార్థులు ప్రీ-యూనివర్శిటీకి వచ్చేటప్పటికి 30 వేలమంది అవుతున్నారు." అని విద్యామంత్రి చెప్పారు.

రాష్ట్రంలో కొత్తగా సర్వార్థ పాఠశాలలు ప్రారంభముగానని, పాతవి కొనసాగగలవని చెప్పారు. ప్రతి సాలి టెక్నికల్‌లో బాలురకు జూనియర్ టెక్నికల్ పాఠశాల ప్రారంభ మవుతుందని, 8 వ తరగతి అయినతరువాత చేరవచ్చని అన్నారు.

ఓరియంటలిస్టుల సమావేశములో పాల్గొనుటకు శ్రీ రాజు నేటిరాత్రి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

రాజమండ్రి మున్సిపల్ ఉపఎన్నిక

శ్రీ కొత్త సూర్యనారాయణ మూర్తి ఎన్నిక

రాజమండ్రి: జనవరి 4: రాజమండ్రి పురపాలక సంఘానికి 27 వ వార్డు (జనరల్ సీట్లు) నుండి జరిగిన ఉప ఎన్నికలో సీపిఐ (ఫ్రంట్ అభ్యర్థి శ్రీ కొత్త సూర్యనారాయణ మూర్తి (కాం) ఎన్నికైనట్లు నేటి ఉదయం ప్రకటించబడినది.

ఈ ఉపఎన్నిక గత శుక్రవారం జరిగినది. ఎన్నిక నిర్వహణాధికారి, కమిషనర్ అయిన శ్రీ థాబూర్‌లాల్ ఓట్లు లెక్కపెట్టారు. శ్రీ కొత్త సూర్యనారాయణకు 1746 ఓట్లు రాగా ఆయనతో పోటీచేసిన శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణ మూర్తికి (పి. ఎస్. పి.) 481 ఓట్లు మాత్రమే వచ్చాయి. (స్వ. వి.)

కాన్పూరులోని సాంకేతికసంస్థ డైరెక్టరు డా. పి. కె. కేల్కర్ అమెరికా సాంకేతికబృంద నాయకుడు డా. నార్మన్ 'థాల్'తో ఏదో సమస్యనుగూర్చి చర్చిస్తున్నారు. కాన్పూరు సంస్థకు 9 అమెరికన్ యూనివర్శిటీలు కలిసి సహాయంచేస్తున్నాయి.

"న్యాయమైనకోర్కెలు మన్నించకపోతే సేకరణకు ఇబ్బంది"

కేంద్రమంత్రి శ్రీ థామస్‌కు ఆంధ్ర రైస్‌మిల్లర్ల రాయబారవర్గం విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 4:

తమ న్యాయమైన కోర్కెలను మన్నించి వెంటనే తీర్చకపోతే ధాన్యసేకరణ అనుకొన్నట్లుగా జరుగకపోవచ్చని ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం తరఫున వచ్చిన రాయబార వర్గంవారు కేంద్ర ఆహార శాఖమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్‌కు స్పష్టపరచారు.

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య, శ్రీయుతులు కె. వి. నరసింహ మూర్తి, తాళ్లూరి గురుమూర్తి, నేమూరి వేంకటరత్నం గడియారం హనుమంతరావు, ముప్పవరపు వేంకటేశ్వరరావుగార్లతో కూడిన రాయబారవర్గం నిన్నసాయంత్రం ఇక్కడ ప్రభుత్వ అతిథిగృహంలో కేంద్ర ఆహారశాఖమంత్రిని కలుసుకొని విజ్ఞాపనపత్రాన్ని సమర్పించినది. ప్రస్తుతము ముడిబియ్యంలో అనుమతిస్తున్న 14% తెచ్చుపరిమితిని 20 శాతానికి పెంచవలసిందిగాను గత ఆగస్టు 1 వ తేదీ నుండి అమలు జరుగుతున్న ఆదనపు 'లెవీ' అమ్మకంపన్నులను బియ్యంధరలోనే వారికి వెనక్కిచ్చవలసిందిగా ఉత్తర్వులు జారీచేయవలసిందిగాను, ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో వున్న బియ్యంధర కంట్రోలు ఉత్తర్వు ప్రభుత్వముచేసే ధాన్యసేకరణకు మాత్రమే పరిమితమై వుండేట్లు మార్చవలసిందిగాను రాయబారవర్గంవారు కేంద్రమంత్రిని కోరారు.

రాయబారవర్గంవారు కేంద్ర మంత్రిని కలుసుకున్న సమయంలో అక్కడ ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖమంత్రి శ్రీ ఏ. బలరామ రెడ్డి, ఆహారశాఖ అధికారులు, కేంద్రఆహార శాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్‌గారు వున్నారు.

రైస్‌మిల్లులలోని అంశాలన్నిటిని పరిశీలిస్తానని కేంద్రమంత్రి శ్రీ థామస్ మిల్లర్లకు చెప్పినట్లు తెలుస్తున్నది.

వివేకానంద విగ్రహం

నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 3: కన్యాకుమారికి ఆవల ఉన్న ఒక శిలమీద స్వామి వివేకానందుని విగ్రహం ప్రతిష్ఠించాలన్న ప్రతిపాదనపట్ల కేంద్రప్రభుత్వం హర్షం వ్యక్తం చేయగలదని, అయితే ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వమే ఒక నిర్ణయానికి రావలసి ఉంటుందని ప్రధాని శ్రీ నెహ్రూ సూచించారు.

డా. ఎం. ఎస్. అనే, మరో 322 మంది పార్లమెంటుసభ్యులు సమష్టిగా ఇటీవల తమకూ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలానికి ఒక విజ్ఞప్తిపత్రం అందజేసిన దరిమిలా ప్రధానమంత్రి ఈసూచన చేసినట్లు తెలిసింది. కన్యాకుమారి సమీపాన స్వామి వివేకానందుడు కొంతకాలం ఉండి ధ్యానంచేసిన శిలమీద ఆయన విగ్రహం ప్రతిష్ఠించాలని వారు తమ విజ్ఞప్తిపత్రంలో కోరారు.

ఈ విషయమై మద్రాసు ముఖ్యమంత్రికి తాము ఒకలేఖ వ్రాయగలమని శ్రీనెహ్రూ, వినతి పత్రంమీద సంతకాలు చేసిన వారికి తెలియజేశారు.

ప్రధానమంత్రి ఈనెల మూడవవారంలో మద్రాసు నగరానికి వెళ్లినప్పుడు ఈ విషయమై మంతనాలు జరుపవచ్చు.

ఈలోగా వివేకానంద శిలాసంఘం కార్యదర్శి శ్రీ ఏకనాథ్ రనడే నేడు ఒక ప్రకటనచేస్తూ ఇటీవల న్యూఢిల్లీలో శ్రీ భక్తవత్సలంతో తాము సమాలోచనలు జరిపినప్పుడు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తికి సంబంధించిన అన్ని విషయాలు పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారన్నారు.

హంతకుని పట్టి వేతలో సుక్రుమాకృషి

ఘనాపతిక కథనం

ఆక్రా, జనవరి 4: తనపై హత్యాప్రయత్నంచేసిన హంతకుణ్ణి పట్టుకొనడంలో అధ్యక్షుడు డా. నుక్రుమాస్వయంగా తోడ్పడినట్లు "ఘనియన్ పెయ్సు" అని ప్రభుత్వ పత్రిక వ్రాసింది.

ఘనా అధ్యక్షుడు, ఇంకో పోలీసు ఉద్యోగి కలిసి ఆ హంతకుణ్ణి అదిమి పట్టుకుంటున్న చిత్రాన్ని ఆ పత్రిక మొదటిపేజీలో ప్రకటించింది.

ఇంతవరకు ఆ పట్టుబడిన హంతకుడు ఎవరో గుర్తు తెలియలేదు. తుపాకి కాల్పులకు గురియై చనిపోయిన ఉద్యోగిమాత్రం సాంపుద గార్టి అని ప్రకటించబడింది.

ఎంత కృషిచేసినా పేదవారు బాధపడక తప్పడంలేదు

ఈ దుస్థితికి కారణాలు పరిశీలించాలని కామరాజ్:

పదవీత్యాగం

ముఖ్యమంత్రి సంసిద్ధత?

హైదరాబాద్, జన 4: సార్వజనీన కార్యక్రమమునకు అంకిత మయ్యేందుకుగాను మరొకసారి పదవీత్యాగమునకు శ్రీ సంజీవరెడ్డి సంసిద్ధతను వెల్లడించినట్లు ఇక్కడి తెలుస్తున్నది.

ఈ సందర్భమున కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కామరాజు కు వ్రాసినట్లు గూడా చెప్పుకుంటున్నారు. ఆంధ్రలో సమర్థులు వున్నందున పరిపాలన దెబ్బతినకుండా కాంగ్రెసు సేవకు తనను వినియోగించుకోవచ్చునని శ్రీ రెడ్డి సూచించినట్లు తెలుస్తున్నది.

ఇన్నాళ్లు, కామరాజు పథకము క్రింద శ్రీ నెహ్రూయే మరికొన్ని మార్పులుచేస్తారని శ్రీ రెడ్డి చేచివున్నారని, ఈ పథకముక్రింద కొత్తగా ఏమీ జరిగేతీరక కనబడనందున ఇప్పుడు శ్రీ సంజీవరెడ్డి ధైర్యనామా ఇవ్వడానికి ముందుకువచ్చినట్లు తెలుస్తున్నది.

ఇటీవలనే శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రంలో పర్యటించే నిమిత్తము తమక్రింద వున్న శాఖలు కొన్నింటిని ఇతరమంత్రులకు మార్చినవంగతి తెలిసిందే. ప్రభుత్వమునుంచి రాజీనామాఇస్తే ప్రజలతో సన్నిహిత సంబంధమునకు అవకాశ మేర్పడుతుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తున్నది. (ఇ. పి. ఎ.)

యాదగిరిలో బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, జనవరి 3: యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 14 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగుతాయని దేవస్థానము సంఘం అధ్యక్షుడు శ్రీ పన్నాలాల్ పిట్టీ, ధర్మకర్తలు శ్రీమతి రాధాబాయి, శ్రీ సీతారామయ్యగార్లు తెలుపుతున్నారు. ప్రతిరోజు స్వామి వారికి వివిధ వాహన సేవలు జరుగుతాయని, 16 నుంచి 19 వరకు వేదాధ్యయనము, విద్వల్గోష్ఠి కవితాగోష్ఠి పారాయణలు జరుగుతాయని, 20 నుండి 23 వరకు సుప్రసిద్ధ సంగీత విద్వాంసుల కచేరీలు, హరికథ నృత్య గీతాదికాలక్షేపాలు జరుగుతాయని ధర్మకర్తలు తెలుపుతున్నారు. 22 వెండి గరుడసేవ, రాత్రికి విమాన రథోత్సవము 23 పూర్ణాహుతి 24 వ శతఘటాభిషేకము జరుగుతాయి.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, జనవరి 2: శ్రీ కె. కామేశ్వరరావు, శ్రీ ఎ. వి. శేషగిరిరావు (మచిలీపట్నం)లను కృష్ణాజిల్లాలో ప్రథమశ్రేణి మాజిస్ట్రేట్లుగా నియమించారు.

మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీ ఆర్. జి. షంసుద్దీన్, యం. శివరంగ రాధరావు, కాళేపల్లి శ్రీ రామశాస్త్రి యు. నరసయ్య, శ్రీమతి పి. శారదాదేవిలను కృష్ణాజిల్లాలో తృతీయ శ్రేణి మాజిస్ట్రేట్లుగా నియమించారు.

గుడివాడకు చెందిన శ్రీ కె. వి. రామనరావు. యన్. శివరామ కృష్ణలను ప్రథమ శ్రేణి మాజిస్ట్రేట్లుగా నియమించారు. శ్రీయుతులు మహమ్మద్ ఇబ్రహీం, టి. కె. మూర్తి, సిహెచ్. కోటీశ్వరరావు కె. ఉమామహేశ్వరరెడ్డి, శ్రీమతి యం. రంగనాయకమ్మలను తృతీయశ్రేణి మాజిస్ట్రేటులుగా నియమించారు.

కలకత్తా, జనవరి 4: రాత్రి యిక్కడ జరిగిన అమెచూర్ స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలలో గేరీఓవెన్ (ఇంగ్లండ్) ఆస్ట్రేలియన్ ఛాంపియన్ అయిన ఫ్రాంక్ హోలిస్‌ను 6-3 ఫ్రేములలో ఓడించి తొలి ప్రపంచ అమెచూర్ ఛాంపియన్ అయినారు.

తెనాలి, విజయవాడ స్టేషన్లలో స్వాగతం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, జనవరి 4: "పదిహేనుఏళ్ల పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచినా దేశములో ఇంకా దారిద్ర్యము తాండవిస్తున్నదని, ఈ దారిద్ర్య నివారణకు సాగించిన కృషి ఫలితము అంతా ఏమైనదో తెలుసుకోవలసి వున్నదని" నేడు విజయవాడ, తెనాలి రైల్వేస్టేషనులలో జరిగిన సభలో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కామరాజు అన్నారు.

గాంధీ నాయకత్వము క్రింద స్వాతంత్ర్య పోరాటములో ప్రముఖపాత్ర వహించినట్లుగానే నెహ్రూ నాయకత్వమున జరుగుతున్న దారిద్ర్య నిర్మూలన పోరాటములో పాల్గొనవలసిందిగా ఆయన ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "నేటికీ కోట్లాది ప్రజలు తిండి, బట్టలేక బాధపడుతున్నారు. ఆకష్టాలను నివారించడానికి కాంగ్రెసు కృషి చేస్తోంది. దేశములోని దారిద్ర్యము పోవడానికి సంపద లభివృద్ధి కావాలి. సంపద అభివృద్ధికి వ్యవసాయం, పరిశ్రమలు వృద్ధిచెందాలి. 15 ఏళ్లుగా మనముచేసిన కృషి ఫలితముగా ఈ రెండు రంగాలలో ఉత్పత్తి ఎంతోపెరిగింది. ఎంత ప్రయత్నము చేసినా బీదలు ఇంకా బాధపడుతూనే వున్నారు. అందుకు, కారణము ఆలోచించవలసిన బాధ్యత మనపైన వున్నది. కాంగ్రెసు ఈ విషయాలన్నింటినీ దృష్టిలోపెట్టుకొని ప్రజాస్వామ్య సామ్యవాద సిద్ధాంతమును అమలుచేయాలని ప్రయత్నము చేస్తున్నది. గాంధీజీ నాయకత్వమున ఆశించిన ఫలితాలు సాధించడానికి ఎంతో కాలము పట్టుతుంది. దానిని ఆచరణలోపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతూవున్నాయి. భువనేశ్వర్‌లో ఆ కార్యక్రమానికి రూపము ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాం. మీరంతా కష్టపడి పనిచేసి సోషలిజం అమలుజరిపే కాంగ్రెసును బలపరచాలని కోరుతున్నాను.

తెనాలి స్టేషన్‌లో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నూట్వీపాటి బ్రహ్మయ్య, మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. లింగయ్య, పట్టాభి రామారావు ప్రభృతులు స్వాగతమిచ్చారు. అక్కడ జరిగినసభలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ల సత్య నారాయణ స్వాగతపత్రము సమర్పించారు. శ్రీ కామరాజు ప్రసంగమును శ్రీ సంజీవరెడ్డి తెలుగులోకి తర్జుమాచేశారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పతాకావిష్కరణ చేశారు.

తెనాలిలో ప్రత్యేకరైళ్లు వచ్చినందులకు, ప్రతినిధులకు దాదాపు వెయ్యిమందికి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య విందు ఏర్పాటుచేశారు. స్టేషన్‌ను పతాకాలు తోరణాలతో శోభాయమానముగా అలంకరించారు.

విజయవాడలో

విజయవాడలో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మరుపిళ్లవిట్టి, పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. అంజిరెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, టి. వి. ఎస్, చలపతిరావు, కె. అప్పారావు, శాసన పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు; పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిట్టకవి రామయ్య, కార్యదర్శి శ్రీ యం. వెంకట్రామయ్య స్వాగతమిచ్చారు.

మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు కృష్ణస్వామినాయుడు, కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్, కేంద్రమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రత్యేకరైళ్లు నూతనకాంగ్రెసు అధ్యక్షుని వెంట ప్రయాణం చేస్తున్నారు.

విశాఖజిల్లా పరిషత్ సిబ్బందికి గృహవసతి

రు 70 వేల ఖర్చుతో రెండు బ్లాకుల నిర్మాణానికి పథకం మంజూరు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 3: తన సిబ్బందికి గృహవసతి కల్పించే నిమిత్తము రు 70 వేల ఖర్చుతో రెండు బ్లాకులు నిర్మించే పథకాన్ని విశాఖజిల్లా పరిషత్ నర్వసభ్య సమావేశం మంజూరు చేసింది.

గత సోమవారం జరిగిన ఈ సమావేశానికి వర్కస్ శ్రీ రాజా సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు. కలెక్టరు శ్రీ విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ రెండు బ్లాకులు 8 కుటుంబాలకు నివాస యోగ్యంగా నిర్మించబడుతవి.

వైజాగ్ ఇరిగేషన్ జిల్లా పరిషత్‌కు మార్చబడిన తరువాత, జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ సిబ్బంది వైజాగ్ ఇరిగేషన్ వనర్ల విషయంలో ప్రశంసనీయమైన కృషి చేసింది. ఈ దృష్ట్యా, చెరువుల పునరుద్ధరణతో సహా 25 ఎకరాలు మొదలుకొని 200 ఎకరాల వరకు ఆయకట్టుకల చెరువుల మరమ్మతులు, వైజాగ్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ పనులను పబ్లిక్ వర్క్స్ శాఖకు అప్పగించాలని అదేవిధంగా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయవలసిందిగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రజాస్వామ్య పరిపాలన వికేంద్రీకరణకు అనుగుణంగా ఉండేట్లుగానే ప్రస్తుతపు పద్ధతినే కొనసాగించ వలసిందిగా కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుదమైనది.

1964—65 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను సమావేశం ఆమోదించింది

బడ్జెట్ వివరాలు: ప్రారంభ నిల్వ రు 22,94,300, ఆదాయము 1,21,92410 ఖర్చు రు 1,24,210, అంత్య నిల్వ రు 20,23,500. ఈ బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వబడినది. తేయాయింపుల వివరము: వైజాగ్ ఇరిగేషన్‌కు, ఋణము, సబ్సిడీల పథకము రు 51,0250 రూపాయలు; రు 2010830, ఏజెన్సీ బ్లాకులతో సహా సెకండరీ విద్యకు: రు 2084870, కేపిటల: రు 5,14930 ప్రాథమిక విద్య రు 3,68,820, ప్రజారోగ్యము: రు 2,82,020, అన్ని పద్దుల క్రింద సాంఘిక సంక్షేమానికి: రు 5,45,500.

పశ్చిమ దేశాలలోకి ప్రాచ్యనాగరికత వ్యాప్తి

ప్రాచ్యభాషావేత్తల అంతర్జాతీయ సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 4: మూడేళ్ళకొకసారి జరిగే ప్రాచ్యభాషావేత్తల అంతర్జాతీయమహాసభ తాలూకు 27వ సమావేశం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తదితర పండితుల ఉపన్యాసాలతో నేడిక్కడ ప్రారంభమైంది.

సమావేశం విజ్ఞానభవన్‌లో వారం రోజులపాటు జరుగుతుంది. ప్రపంచమంతటినుండి సుమారు 600 మంది ప్రాచ్యభాషావేత్తలు, భారత్‌లోని మరో అంతమంది సమావేశంలో పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి నేత్రచికిత్సానంతరం విశ్రాంతి తీసుకుంటున్నందున సమావేశానికి హాజరు కాలేకపోయారు. ఆయన ఉపన్యాసాన్ని ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ చదివారు. రాధాకృష్ణన్ తన ఉపన్యాసంలో ఈజిప్టు, బాబిలోన్ సిరియా, ఇరాన్, ఇజ్రేల్ వంటి ఆసియా, లగ్నేయాసియాల సంస్కృతులు గ్రీకు, రోమన్ ఆధునిక ఐరోపా, అమెరికా రాజ్యాలపైన్నెతం తమ ప్రభావాన్ని చూపాయని అన్నారు. రవాణా, సమాచార సౌకర్యాలు లేని యుగాలోకూడా ప్రాచ్యనాగరికత పశ్చిమ దేశాలకు విస్తరించిందని ఆయన తెల్పారు.

మద్రాసు, జనవరి 4: విల్లివాకం ఆంధ్ర సంఘం,—మద్రాసు—94 దళమ వార్షికోత్సవ సందర్భంలో భారత రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జనవరి 5 ఆదివారం సాయంత్రం 6 గంటలకు విల్లివాకం ఎస్. పి. హైస్కూలు వద్ద తెలుగు సంచార గ్రంథాలయానికి, ఎస్. ఎస్. ఎల్. సి విద్యార్థులకు ఉచిత రాత్రి భోజనములకు ప్రారంభోత్సవం చేస్తారు. మద్రాసు శాసన సభాసభ్యులు శ్రీ ఆర్. గోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెస్ స్పెషల్ రైలు మద్రాసులో బయలుదేరడానికిముందు ఇష్టాగోష్ఠి జరుపుతున్న శ్రీ కామరాజ్, కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాధవన్ నాయర్.

అమెరికా అంతరిక్ష కార్యక్రమం ఖర్చుకోత

జాన్‌సన్ ప్రకటన: చంద్రమండల యాత్రకు ప్రతిబంధకం కాదు

జాన్‌సన్ సిటీ (టెక్సాస్), జనవరి 4:

అమెరికా అంతరిక్ష కార్యక్రమం, అణుశక్తి కమిషన్‌లకు కేటాయింపులను తాను తగ్గిస్తున్నట్లు అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ నిన్న ప్రకటించారు. అట్లాగే వ్యవసాయపు కేటాయింపులలో గూడా కోత పడుతుందన్నారు.

1965 అమెరికాబడ్జెట్టును 10 వేల కోట్ల డాలర్ల దాదాపుల్లో పుంజేందుకు నీలుగా ఈ ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆయన విశదంచేశారు. ఇందులో అంతరిక్ష పరిశోధనకు కేటాయించవలసిన మొత్తాల్లో కోతవల్ల అమెరికా ఆ చంద్రయాత్ర తలపెట్టిన కార్యక్రమాలకు ఎటువంటి లోటును వాటిల్లకుండా చూడటం జరుగుతుందని, చంద్రగ్రహానికి మనుష్యుణ్ణి పంపేకార్యక్రమానికి ఈ కోతవల్ల ఎటువంటి ప్రతిబంధకము ఏర్పడదని శ్రీ జాన్‌సన్ అన్నారు.

ఇప్పుడు ఈ అంతరిక్ష పరిశోధనకు, వ్యవసాయానికి, అణుశక్తి కమిషన్ సంబంధించిన కేటాయింపులలో ప్రకటించిన కోతలు కొన్ని కోట్ల డాలర్లలో వున్నాయి.

నష్టపెంకలో శ్రీ జాన్‌సన్ తన బడ్జెట్టును కాంగ్రెస్‌కు సమర్పిస్తారు. ఈ బడ్జెట్టు మొత్తం 10 వేల కోట్ల ఒకటి, రెండు శాతం అటు ఇటు వుంటుందని శ్రీ జాన్‌సన్ అన్నారు.

బాలికలకు విద్యా సదుపాయాలఅభివృద్ధితథ్యం

నెహ్రూ హామీ: అఖిల భారత మహిళా సభలో స్త్రీవిద్యపై గోష్ఠి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 4: వచ్చే కొన్నిఏళ్లలో బాలికల విద్యా సదుపాయాలు అభివృద్ధిచెంది తీరుతాయని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అఖిల భారత మహిళా మహాసభకు హామీ ఇచ్చారు.

ప్రాథమిక, సెకండరీ దశలలో బాలురు, బాలికల విద్యా సదుపాయాల మధ్యకల అంతరాన్ని తగ్గించే మార్గాలనుగూర్చి చర్చించే నిమిత్తం అఖిలభారత మహిళాసభ ఏర్పాటు చేసినగోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధానమంత్రి ఈ హామీ ఇచ్చారు. విద్యార్థినుల సంఖ్య కొంత తక్కువగా ఉన్నదంటే, తల్లిదండ్రులు తగిన ఉత్సాహం చూపకపోవటమే అందుకు ప్రధాన కారణమనీ, బాలికల చదువు విషయంలో ఈనాడు ఎట్టి వ్యతిరేకత లేక పోవటంవల్ల, అందుకు కావలసిన సదుపాయాలు అభివృద్ధి చెంది తీరుతాయనీ ఆయన అన్నారు.

బాలికలకు ఇరోధికంగా విద్యావసతులు ఏర్పాటే మార్గాలను అన్వేషించటమే ప్రస్తుత సమస్య అనీ, జనాభా కొద్దిసంఖ్యలవారిలో సుమారు ఐదేళ్లలో దేశంలోని ప్రతి బాలునకు, బాలికకు విద్యావసతులు సమకూరవచ్చునని శ్రీ నెహ్రూ తెల్పారు.

"బాలికలు చదువుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో వారికి విద్యాసదుపాయాలు అంతగా అభివృద్ధి చెందలేదు. ఇప

ద. ఆఫ్రికా పరిస్థితి పరిశీలనకు నిపుణుల సంఘం

భద్రదామండలి తీర్మానం ప్రకారం త్వరలో ఉథాంట్ చే నియామకం

దక్షిణాఫ్రికా రాజ్యసమితి, జనవరి 3: ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో నెలకొన్న పరిస్థితులు శాంతియుతంగా పరిష్కరించే మార్గాలను, ఈ సందర్భంలో సమితి నియోగించబడిన పత్రాన్ని పరిశీలించేందుకు సమితి రాజ్యాధ్యక్షుడు ఉథాంట్ తాము నిరు మిన్నున్న నిపుణుల సంఘంలో ఎవరెవరు ఉంటారో త్వరలోనే ప్రకటించబడ్డు.

ఈ సంఘంలో ఇద్దరు పాశ్చాత్య రాజ్యాలకు చెందినవారు, ఇద్దరు ఆఫ్రికన్లు, ఒకరు తూర్పుదేశాలకి, ఒకరు యుగోస్లావియాకు చెందినవారు ఉండవచ్చునని తెలుస్తోంది.

దక్షిణాఫ్రికా జాతివివక్ష విధానాలపై భద్రదామండలి గత డిసెంబరు 4 వ తేదీన ఒక తీర్మానాన్ని ఆమోదించి, కొన్ని ఇతర సూచనలతోపాటు ఒక సంఘాన్ని నియమించాలని కూడా సూచించింది.

ఉథాంట్ ఏర్పాటుచేస్తున్న సంఘంలో వాషింగ్టన్‌లోని స్వీడిష్ రాయబారి శ్రీమతి మిర్డల్, ఇదివరలో సమితి ధర్మకర్తృత్వ సంఘంలో బ్రిటిష్ ప్రతినిధిగా వ్యవహరించిన సర్ హ్యూ ఫాట్ ఉండవచ్చు నని సమాచారం. ఆఫ్రికన్లలో ఘనానాకు చెందిన న్యాయశాస్త్రవేత్త ఒకరు, మొరాక్కోకు చెందిన వారు మరొకరు నియుక్తులు కావచ్చును.

సియామరం జరిగినవెంటనే సంఘసభ్యులు ఇక్కడ సమావేశమై సమితి కార్యదర్శితోనూ, తమలోతాము సమాలోచనలు జరుపగలరని తెలుస్తోంది. భద్రదామండలి సూచించిన పరిశీలనాంశాలు అస్పష్టంగా ఉన్నందున వాటికి నిర్వచనం చెప్పుకోవలసిఉంది.



ఎయిర్ చైఫ్‌మార్షల్ అర్జున్‌సింగ్ డిసెంబర్ 30-న హైదరాబాదులో ఎన్. సి. సి. విద్యార్థుల విన్యాసాన్ని తిలకించి గౌరవాభివందనం స్వీకరించారు. ఈ విన్యాసంలో 6 వేలమంది విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాదులో 7 ఎన్. సి. సి. శిక్షణకేంద్రాలు 14 లోజులపాటు శిక్షణశిబిరాలను నిర్వహిస్తున్నారు.

వైళ్ళను పూర్తిగా తనిఖీ చేసేందుకు వీలులేదు

దాస్‌సంఘానికి చైరాన్ న్యాయవాది స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 3: అఫిడవిట్లలో ఉపయోగించిన పైళ్ళలోని భాగాలనే తనిఖీ చేయ నిస్తాము, పైళ్ళను పూర్తిగా తనిఖీ చేయ నివ్వమని ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ తరఫు న్యాయవాది శ్రీ జయగోపాల్ సేఠీ నేడు దాస్ విచారణసంఘానికి తెలియజేశారు.

22 పుటలుగల తమ దరఖాస్తులో శ్రీ సేఠీ ఎనుటి పక్షంవారు కోరిన పత్రాలన్నిటికీ అభ్యంతరాలను వివరించారు. 435 పత్రాలు తనిఖీ చేయించాలని అవతలివారు కోరడంలో సహేతుకతను గుర్తించినట్లు తోచదని తెలిపారు. తనిఖీ అనేది ఏ పద్ధతిలో ఎలా జరగాలో ఈ సంఘమే స్పష్టంగా సూచించాలని పేర్కొన్నారు. తమ అధీనంలోలేని పత్రాలను తనిఖీ చేయించలని ఆదేశించరాదని కోరారు. ఇంకా ఇలా వివరించారు.

"ఈ పత్రాలు ఆరోపణలకు సంబంధించినవని అయివుండాలి. అవి కూడా మెమోరియల్‌లో పేర్కొన్నవే కావాలి. క్రొత్తగాచేసిన ఆరోపణలకు సంబంధించి వుండరాదు. ప్రజాశేయస్సురీత్యా అనుసరించే విధానానికి సంబంధించిన పత్రాలను చూపించమని కోరరాదు. మూడవవారికి ఇందులో ప్రమేయం వుండరాదు."

మెమోరియలిస్టుల తరఫు న్యాయవాది శ్రీ నేడ్‌వాట్ ఈ అభ్యంతరాలకు తమ సమాధానం ఇచ్చేందుకు తగు వ్యవధి నిప్పించాలని కోరారు. పైళ్ళలో అధికార రహస్యాలు వుండవచ్చునన్నదానికి వాటిని చదవడం కష్టతరమైనదనీ అవాంఛనీయమయిన ప్రయోజనాలకు వాడుకోగల అవకాశం వున్నదనీ, కనుక ఆయా పైళ్ళలో ఏవి పత్రాలు అవసరమో వాటినే తనిఖీ చేయనిస్తామని సేఠీ వాదించారు. సహకారసంస్థలు, వాటి జమాఖర్చు నివేదికలు, సభ్యత్వం, మున్నగువాటి తాలూకు పైళ్ళను ఇవ్వజాలమని అవి ఈ కేసుకు సంబంధించినవని స్పష్టంచేశారు.

ఏది సంబంధిలినదో, ఏది సంబంధించినది కాదో, అసలు ముందు తేలాలని శ్రీ వ్యాస్ అన్నారు. పైలులోని 400 పుటలను చూడ నివ్వడం జరుగదని శ్రీ సేఠీ గట్టిగా చెప్పారు.

శ్రీ అబ్దుల్ గనిదార్ తరఫున దాఖలయిన నాలుగు దరఖాస్తులను శ్రీ దాస్ తిరస్కరించారు.

స్వర్ణకారులపై ఆస్తిపన్ను రద్దు

ప్రొద్దుటూరు పురపాలక సంఘం తీర్మానం

ప్రొద్దుటూరు, జనవరి 2: స్వర్ణకారులు పనులలేక చాలకష్టపడుతున్నందున, వారిపై 63–64 సంవత్సరానికి విధించబడిన ఆస్తిపన్నును రద్దుచేస్తూ నిన్న స్థానిక పురపాలక సంఘ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ తీర్మాన ప్రతిపాదనను శ్రీ ఏ. చాదుల్లా ప్రతిపాదించగా శ్రీ పాణ్య ఎర్రమునిరెడ్డి బలపరచారు. ప్రొద్దుటూరులో స్వర్ణకారుల కుటుంబాలు 110 వున్నవి. సమావేశానికి శ్రీ సోమిశెట్టి చిన్న సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘముచే ఆమోదించబడిన ఆ తీర్మానము ప్రభుత్వము ఆమోదించనంతకాలము–కమీషనరు విధిగా ఆమలుజరుపవలెనని, ఆ విధంగా ఇటీవల ఒక హైకోర్టు తీర్పు నిచ్చియున్నదని ఎర్రమునిరెడ్డి అన్నారు. (స్వ.వి.)

ప్రజలతో సాన్నిహిత్యం: ఆంధ్రమాదిరి ఏర్పాట్లు

గుజరాత్ ముఖ్యమంత్రి మెహతా ఆలోచన

రాజకోట, జనవరి 4: ముఖ్యమంత్రిగా తన కాలాన్ని ఎక్కువగా ప్రజలమధ్య గడపడానికి వీలుగా గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్‌మెహతా ఒక పథకాన్ని ఆలోచిస్తున్నట్టు వెల్లడైంది.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఏర్పాటు పద్ధతిలో గుజరాత్‌లో ఈ ఏర్పాటు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కొద్దిరోజుల క్రితం తాను నిర్వహిస్తున్న శాఖను ఇతరులకు అప్పగించారు. శాసన కాంగ్రెసుపక్షం నాయకత్వాన్ని అర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగించారు.

ఈ పథకం కార్యరూపం దాలిస్తే గుజరాత్ శాసన కాంగ్రెసు పక్షనాయకత్వం వస్తుత ఉపనాయకుడైన ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కు లభిస్తుంది. ముఖ్యమంత్రి ప్రణాళిక, అర్థిక శాఖలవంటి ముఖ్యమైన శాఖలను నిర్వహిస్తున్నందున మంత్రుల శాఖలలోకూడా మార్పులు రావచ్చును. అప్పుడు శ్రీ మెహతా ప్రజలతో సన్నిహిత్యం ఏర్పరచుకోవడానికి వివిధ జిల్లాలలో విస్తృతంగా పర్యటించగలరు. (ఐ. పి. ఐ.)

నెలాఖరున అదనపు శిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం

తొలి జట్టులో పాల్గొనడానికి తెన్నేటి సంసిద్ధత

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 4: ప్రజాభిప్రాయానికి ప్రభుత్వము లొంగిరాకపోతే అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకముగా అఖిలపక్ష కార్యాచరణసంఘం జనవరి ఆఖరుకు సత్యాగ్రహములు ప్రారంభించవచ్చును.

సత్యాగ్రహస్వరూపమును ముహూర్తమును నిర్ణయించుటకు ఈ నెల మూడవ వారములో కార్యాచరణసంఘము సమావేశమవుతున్నట్లు నేడు ఇక్కడ కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు సత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మొదటి జట్టులో సత్యాగ్రహము చేయడానికి ప్రజాపార్టీ నాయకులు కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు ముందుకు వచ్చినట్లు శ్రీ కృష్ణారావు వెల్లడించారు. అదేవిధముగా కార్యాచరణ సంఘంలోని ఇతర నాయకులుకూడా సత్యాగ్రహము చేయడానికి సిద్ధంగావున్నారు.

సత్యాగ్రహమునకు కార్యక్రమము తయారు చేయవలసివుందని కొద్దిరోజుల్లో కనీసము 20 నుండి 25 వేలమంది సత్యాగ్రహులుగా నమోదు గావచ్చని శ్రీ వై. వి. కృష్ణారావు చెప్పారు'

అదనపు భూమిశిస్తు విధింపు పున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 1963 ఏప్రిల్ వెలరి జర్వు బ్యాంకు బులిటెన్‌ద్వారా 1961–62 తో పోలిస్తే భూమిశిస్తు 50% పెరిగినట్లు తెలుస్తోంది. వివిధవద్దులక్షింద బకాయిలను సరిగా వసూలుచేస్తే వ్యవసాయదార్లపైన ఈ పన్ను వేయవలసిన అవసరము వుండదు. విత్రయింపన్నుక్రింద రు. 3.5 కోట్లు ఎక్సయిజుక్రింద రు 5 కోట్లు, పారిశ్రామిక ఋణాలక్రింద రు 12 కోట్లు, అయిల్ ఇంజనులు సంపుసెట్లు ఋణాలుక్రింద రు 4.5 కోట్లు రావలసి వుంది. ఇవంతా ధనవంతులు, భూస్వాములనుండి రావలసిన మొత్తమే. ఇదేవిధంగా సంపూర్ణముగా విఫలమైనందున మద్యనిషేధమును రద్దు చేయవచ్చును. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వాస్తవస్థితిని గుర్తించి దారితీసినందున ఈ విషయంలోఆంధ్రప్రదేశ్‌కు అక్షేపణ వుండవలసిన అవసరంలేదు," అని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ధాన్య సేకరణ: బియ్యం డీలర్ల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 2: విజయవాడ బియ్యం వర్తకులసంఘం, ఆంధ్ర పంటల ఎగుమతిదారుల సంఘంవారు నిన్న హైదరాబాదులో రాష్ట్ర వ్యవసాయమంత్రికి ఒక నివేదికను సమర్పిస్తూ బియ్యం డీలర్లపద్ధ ప్రభుత్వం బియ్యం సేకరణ చేయరాదని కోరుతూ ఒక నివేదికను సమర్పించారు. తాము వద్దుకొని బియ్యంచేసేవారుకాదని, మొదటి కొనుగోలుదారులు అలా చేసినవారి నుంచి బియ్యం కొనగలమని (రెండవ కొనుగోలుదారు) వివరించారు. రోజువారీ వ్యాపారానికి మించిన నిల్వలు తమదగ్గరవుండవని లాభదృష్టిలో నిల్వపోయమనికూడా చెప్పారు'

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు గార్లపాటి వెంకటరామయ్య, జె. ఎస్, ఎల్. ఆంజనేయులు (రెండు సంఘాల అధ్యక్షులు) పాట్టిసత్యనారాయణ, వరదావెంకటేశ్వరరావు. నూకల సుబ్బారావు, బన్సీలాల్, యు. నారాయణరాజు, ప్రభల శీతారామయ్య, కె. హనుమంతరావు ప్రభృతులు వున్నారు: స్థానిక సభ్యులు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు నాయకత్వాన వీరి నివేదికను సమర్పించారు.

వీరి సూచనలను సానుభూతితో పరిశీలించడానికి మంత్రి వాగ్దానంచేశారు.

పోటీ కమ్యూనిస్టుపార్టీల నిర్మాణం: చైనా బెదరింపు

మాస్కో అనుకూల పక్షాలను పాతిపెట్టాలని చైనా పార్టీ ప్రచార శాఖాధికారి సలహా

లండన్, జనవరి 4: మాస్కోకు అనుకూలంగా వుండే కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా ప్రపంచమంతటా నూతన కమ్యూనిస్టు పార్టీలను నెలకొల్పవలసిందిగా చైనా మొదటిసారిగా ఇప్పుడు పిలుపునిచ్చింది.

ఈ పోటీ పార్టీలు ఐరోపా, ఆసియా, లాటిన్ అమెరికాలలో ఏర్పాటుకాగలవు. ఇవి తుదకు సనాతన పార్టీలను పాతిపెట్టగలవని చైనాపార్టీ కేంద్రసంఘ ప్రచారశాఖ సహాయ డైరెక్టరు శ్రీ చౌయాంగ్ స్పష్టంచేశారు. అక్టోబరు 26 న చేసిన ఈ ప్రసంగం ఇప్పుడే ప్రచురణకు విడుదలచేశారు. చిన్న పుస్తక రూపంలో కూడా చైనా ప్రచురిస్తున్నది. పత్రికలు, రేడియో, దీనిగురించి చాలా ఘనంగా ప్రచారం చేస్తున్నాయి.

"మాస్కో వర్గీయులు అధునిక రివిజనిజం దుష్ప్రభావానికి లోనైనారు. వారు సోషల్ డెమొక్రాట్లవంటి వారే. నిజమయిన మార్క్సిస్టు–లెనినిస్టులను వారు వెళ్ళగొట్టుతున్నారు. అవిధంగా నూతన విప్లవాత్మక పార్టీలనిర్మాణానికి దోహదమిస్తున్నారు. రష్యాలోను ఇతరకమ్యూనిస్టు రాజ్యాలలోను ధనికవాద పునరుద్ధరణ ప్రమాదం కలదు. సిద్ధాంతరీత్యా ఇక చైనా–రష్యాలమధ్య రాజీ కుదిరే అవకాశంలేదు. ఐక్యతపేరుతో మూల సూత్రాలను కమ్యూనిస్టులు ఎన్నడూ త్యజించరాదు."

గార్డియన్ పత్రికలో విక్టర్ జోర్జా ఇలా వ్రాస్తున్నారు:

"పోలెండుకు క్రుశ్చేవ్ ప్రయాణం కారణాలు వెల్లడించబడలేదు. కేవలంఅనధికారసందర్శనేనని చెప్పబడింది. కాని నిజానికి చైనా–రష్యా సిద్ధాంతవిభేదాల చర్చామాత్రం సాగుతుంది. గతవర్షాలకాలంలో చైనాను ఇండిచే తీర్మానం చేసే ఉద్దేశంతో రష్యా ప్రపంచపార్టీల సభ జరిపిద్దామనుకుంది. కాని పోలిష్, ఇటాలియన్, ముస్సగుపార్టీలు దీనివి వ్యతిరేకించాయి. ఇట్టి తీర్మానం మూలంగా కమ్యూనిస్టు కూటమి చీలిక విస్తృతము, శాశ్వతము, అయి రాజీకి ఐక్యతకు మార్గాలను బంద్ చేయగలదని వాదించాయి."

న్యూఢిల్లీ, జన 4: 1962–63 లో మొదటి ఎనిమిది నెలలలోను భారతదేశం 512 కోట్ల రూపాయల విలువగల సరుకుల ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. 1962–63 లో ఇదే కాలంలో జరిగిన ఎగుమతులకన్నా ఇది రు. 57 కోట్లు అధికం.

ఆస్పత్రుల పరిస్థితులపై దర్యాప్తు

రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యమంత్రి సూచన

బెంగుళూరు, జనవరి 3: వివిధ రాష్ట్రాలలో ఆస్పత్రులు పరిస్థితులను వివరించేందుకు సంఘాలను నియమించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డా. సుశీలానయ్యర్ సూచించారు.

వచ్చే ప్రణాళికాకాలం అవసరాలనుగూర్చి ఆలోచనా నేనుకొనడానికి ఈ విధమైన పరిశీలన ముఖ్యమనికూడా ఆమె నేడు ఇక్కడ మైసూరు ప్రభుత్వ ఆరోగ్య వైద్యశాఖాధికారుల మధ్య సభను ప్రారంభిస్తూ చెప్పారు.

పెక్కుసందర్భాలలో పడకల సంఖ్య పెంచవలసిన సమస్యను ఆస్పత్రులు ఎదుర్కోవలసివస్తోందనీ, అయితే అందుకు తగ్గట్టుగా వైద్యసదుపాయాలు పెరగటంలేదనీ డా. నయ్యర్ తెల్పారు. "ఈ పరిస్థితులలో డాక్టర్లు బాగా పనిచెయ్యటం సాధ్యమేనా?" అని ఆమె ప్రశ్నించారు. పైపెచ్చు ప్రజలకు కూడా కలిగే ప్రయోజనమేమీ ఉండదన్నారు.

ఒక పట్టణంలో రోగులతో కిటకిటలాడుతున్న ఒక ఆస్పత్రిని ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొంటూ, నడుపాయాల కొరత వల్ల ప్రసవించిన స్త్రీలను 12–16 గంటలలో ఇళ్లకు పంపివేయవలసి వస్తోందని, ఇది హృదయవిదారకమైన విషయమనీ కేంద్ర మంత్రి అన్నారు.

వైద్యసిబ్బంది సమాజం అవసరాలకు తగినంతగా లభ్యంకాకపోవడాన్ని ప్రస్తావించి ఇటీవల తాము ఇండోనీసియాలో పర్యటించడానికి వెళ్లినప్పుడు పరిమితంగా ఉన్న సిబ్బందితో ఆదేశం మంచి ఏర్పాట్లు చేయటం మాచామని డా॥ నయ్యర్ చెప్పారు. కనీస ఆరోగ్య నడుపాయాలు కల్పించడానికి ఒక దశాబ్దంపాటు వేచి ఉండవలసిందని భారతదేశం తన ప్రజానీకానికి చెప్పజాలదనీ, అందువల్ల ఉన్న సాధనసంపత్తిని బాగా సమన్వయం చేసుకుని వీలైనంత ఎక్కువ ప్రయోజనం పొందాలని ఆమె హితవుచెప్పారు. ఈ లక్ష్యంతోనే కేంద్రప్రభుత్వం ప్రయోగాత్మక ప్రాతిపదికపై అధికతర జిల్లా ఆరోగ్యసదుపాయాల పథకం రూపొందించిందనీ, దీనిని త్వరలోనే ఐదు రాష్ట్రాలలో ప్రవేశపెట్టటం జరుగుతుందనీ చెప్పారు. కుటుంబ నియంత్రణం, కుటుంబ సంక్షేమ పథకాలను సమన్వయపరచే విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాసిందని, ప్రతి బ్లాక్‌లోనూ 12 మంది వైద్యసిబ్బంది ఈ పథకాలను నిర్వహించగలదని తెల్పారు.

ఇప్పుడు టిఎమ్‌బి అదనపు ఖర్చు లేకుండా అధిక అభివృద్ధిని సమకూర్చు చున్నది.

టి. ఎమ్. బి. ట్రక్ ఇప్పుడు భారత స్థితిగతులకనుకూలించునట్లు రూపొందించబడిన కొత్తకార్‌ను అమర్చుకున్నది. పూర్తిగా పరిశీలించబడిన ఈ కార్‌నకుగల ప్రత్యేక సుగుణములలో బహుకొద్దివి ఇవిగో:

1 అత్యంత దృఢమైన, ఉక్కు ఉపకట్టడము కలిసి ఏకమైయున్న అంతా ఉక్కు రూపు మరియు రబ్బర్ చక్రముల మీద అమర్చబడిన ఉక్కు అడుగు గలది. డ్రైవర్ అలసటను తగ్గించుటకు అనుకూలం.



2 సురక్షితంగా నడిపే నిమిత్తం 20% పెద్ద అద్దపు ఆవరణ గలది.



3 తాత్కాలికంగా గాలి ప్రసారం మరియు డ్రైవర్ సౌఖ్యం నిమిత్తం అమర్చబడిన గాలి ప్రవేసించే రెండు పెద్ద గొట్టపు రంధ్రములు.

4 సురక్షితమైన, విశాల గదిని నిర్మించుటకు అనుకూలించే 300 మిల్లి మీటర్ల వెడల్పయిన స్థలము గలది.



క్రొత్తది

పాతది



తాతా
మెర్సిడీస్-బెంజ్

టాటా ఇంజనీరింగ్ అండ్ లోకొమోటివ్ కం. లిమిటెడ్.
అమ్మకాల ఆఫీసు. 148, మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి. 1.

maa. T. 1451 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.